నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | సెప్టెంబర్ 29. 2024 | www.navatelangana.com

## క్రీడలు మానసిక వికాసానికి దోహదం

• ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ- హన్వాడ



క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎస్ఎం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకా రులను తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. రామన్న పల్లిలో 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభి ంచారు. 41.5 లక్షలతో నిర్మించిన ప్రారంభించారు పాఠశాల ప్రహరీ గోడకు రాజకీయాలు ముడి పెట్టడం సరైనది కాదని పాఠశాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. షేక్ పల్లి గ్రామంలో నిర్మాణానికి శంకుస్థాపన చేశారు కింద అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ సిలిండర్లు 500 రూపాయలకే అందించి పత్రాలను అందజేశారు. నాగం బాయ్ తండాలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు అనారోగ్యంతో మరణించిన బి శివకుమార్ ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఇవాళ అర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ,డీసీసీ కార్యదర్శి రంకార కృష్ణయ్య యాదవ్,వై అచ్చన్న ,డాక్టర్ బాల్‌రెడ్డి ,ఎంపీడీవో యశోద,తహసీ ల్దార్ కృష్ణనాయక్ ,ఎంఈఓ గోపాల్ నాయక్ ,నాయకులు వేముల కృష్ణయ్య ,రఘు పతి రెడ్డి ,సత్యం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మైనార్టీ సంక్షేమం కోసం 15 పాయింట్ల సూత్రాల కమిటీని ఏర్పాటు చేయాలి

• ఆల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



మైనార్టీల సంక్షేమం కోసం ప్రధానమంత్రి 15 పాయింట్ల సూత్రాల కమిటీని ఏర్పాటు చేయాలని అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ముహమ్మద్ జహంగీర్ బాబా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తమ సొసైటీ తరఫున శనివారం ప్రధానమంత్రి కార్యాలయానికి పబ్లిక్ గ్రీవెన్స్ ద్వారా విజ్ఞప్తి పత్రం పంపించినట్లు తెలిపారు. మైనార్టీ వ్యవహారాల ద్వారా దేశవ్యాప్తంగా కొత్త కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. 15 పాయింట్ల కార్యక్రమాన్ని కొనసా గించడానికి దేశవ్యాప్తంగా మైనార్టీల సంక్షేమం కోసం చర్యలు తగిన తీసు కోవాలని కోరారు. ప్రభుత్వం అధికారికంగా 15 పాయింట్ల ప్రోగ్రాం కమిటీలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మైనార్టీల అభివృద్ధి ద్వారానే దేశము అభివృద్ధి చెందుతుందన్నారు.

## బాలాజీ మార్కెట్‌యార్డు చైర్మన్‌గా హరలింగం ముదిరాజ్

నవతెలంగాణ- నవాబ్‌పేట



మండల కేంద్రంలోని బాలాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గా పోమాల హరలింగం ముదిరాజ్,వైస్ చైర్మన్‌గా తుల శిరాం నాయక్ తో పాటు 18తో పాలక వర్గం ఎంపిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పట్లో తాను కొనసాగిన బీఆర్ఎస్‌కి మధ్యంతరంగా రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనాటి నుంచి ఈనాటి వరకు కూడా పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ఉన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, డీసీసీ మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డిలకు చేదోడు వాదోడుగా ఉంటూ గత సంవత్సరం డిసెంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనిరుద్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలను,తన గెలుపుకు చేసిన కృషిని పరిగణలోకి తీసుకున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆయనను చైర్మన్ గా నియమించి ఆయన కోరికను నెరవేర్చుకున్ననని తెలిపారు. తనకు సహకరించిన మండల అధ్యక్షుడు రాంచంద్రయ్యకు కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## వృద్ధులకు జేకే ట్రస్ట్ గుర్తింపు కార్డుల పంపిణీ

నవతెలంగాణ-నవాబ్‌పేట



నవాబుపేట మండల కేంద్రంలో జేకే ట్రస్టు ద్వారా వృద్ధులు, పురుషులకు, మహిళలు, దివ్యాంగులకు,వ్యక్తిగత ప్రయోజనాలు పొందుటకు జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండవ రోజు కూడా కార్డుల పంపిణీ చేశారు. తాము ఇచ్చిన కార్డు ద్వారా జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలల్లో ప్రయోజనాలను పొంద వచ్చని జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి సుధాకర్ చారి సూచించారు. ఈఅవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రచార కార్యదర్శి పుట్టి ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టంకర నిరంజన్ , జోగు చందు,పుట్టి మహేష్ కుమార్,లోకి రావు ప్రభాకర్. మహమ్మద్ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

## ముసాయిదా తుదిఓటరు జాబితా విడుదల

నవతెలంగాణ- నవాబ్‌పేట



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ముసాయిదాతుది ఓటరు జాబితాను శనివారం విడుదల చేసిన సందర్భంగా ఎంపీడీవో జయరాం నాయక్ ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీలలో ఓటరు జాబితాను అందుబాటులో ఉంచామని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ బద్రు నాయక్,సూపరింటెండెంట్ గోవింద రెడ్డి ,కార్యాలయ సిబ్బంది నోటీసు బోర్డులో అతికించారు. మండల పరిధిలోని ఇప్పటూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఓటరు జాబితాను శనివారం విడుదల చేశారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

మహమ్మదాబాద్ : రక్తదానం ప్రాణదానంతో సమానమని మహమ్మదాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో భగత్ సింగ్ యువజన సంఘం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రక్త దానంతో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి ప్రాణాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు. అన్ని దానాల్లో రక్తదానం ఎంతో గొప్పదన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ శాంతి రంగ్య,భగత్ సింగ్ యువజన సంఘం అధ్యక్షుడు యాదగిరి, బీజేపీ మండల అధ్యక్షుడు కృష్ణయ్య,కాంగ్రెస్ యువజన నాయకుడువిష్ణువర్ధన్‌రెడ్డి,వేణుగౌడ్ పాల్గొన్నారు.



## నేడే పాలమూరు సాహితి అవార్డు ప్రదానోత్సవం

నవతెలంగాణ-మహబూబ్ నగర్

పాలమూరు సాహితి ఆధ్వర్యంలో ఆదివారం పాలమూరు సాహితి అవార్డు - 23 ప్రదానోత్సవం "హరితస్వప్నం" పుస్తకావిష్కరణ ఉంటుందని పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు సాహిత్యరంగంలో విశేషకృషి చేస్తున్న కవులకు గత పధ్నాలుగు సంవత్సరాలుగా పాలమూరు సాహితి కవితాసంపుటాలకు పురస్కారాలను అందజేస్తున్నదన్నారు. 2023 సంవత్సరానికి గాను ప్రముఖ కవి డాక్టర్ బాణాల శ్రీనివాసరావు రచించిన "రాత్రి సింఫని" కవితాసంపుటి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ పురస్కారం కింద శాలువా, మెమెంటోలతో పాటు ఐదువేల నూటపదహార్ల నగదు బహుమతిని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ లోగల కాళోజీ హాల్‌లో 29న నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యఅతిథిగా పుస్తకావిష్కర్తగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగుశాఖ మాజీ అధ్యక్షులు ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు, జిల్లా కళాకారుల సంస్థ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది వల్లపురెడ్డి మనోహర్ రెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారని, విశిష్ట అతిథిగా ప్రముఖ విద్యావేత్త కె.లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది, కృతి స్వీకర్త బుర్రి వెంకట్రామారెడ్డి హాజరవుతారని తెలిపారు.

## ఘనంగా గుర్రం జాషువా జయంతి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



గుర్రం జాషువా జయంతిని కేవీపీఎస్,సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా గుర్రం జాషువా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులుఎం మాణిక్యం రాజు,రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు,సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే. .గోపాల్ మాట్లాడుతూ గుర్రం జాషువా కవిత్వాన్ని ఆధారం చేసుకుని మూఢ నమ్మకాలపై తిరగ బడ్డారని కొనియాడారు. వినుకొండ సభలో పద్యాలు చదువు తుంటే తక్కువ కులం వాడివాని సభలోకి ఎందుకు రానించారని జాషువాని అవమానించారని గుర్తుచేశారు. ఉత్తర భారత దేశంలో బీజేపీ అధికారం ఉన్న రాష్ట్రాల్లో నేటికీ దళితులను, తక్కువ కులం వారని అవమానిస్తూ,దాడులు చేస్తున్నారన్నారు. ప్రజలను చైతన్యం చేస్తూ ప్రభుత్వవిధాలకు వ్యతిరేకంగా పోరాటాలను రూపొందించాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్‌టౌన్ అధ్యక్షులు ఆదివిష్ణు,సాయిబాబా భరత్, తదితరులు పాల్గొన్నారు.

# శారీరక దృఢత్వం...క్రీడలకి సాధ్యం

• సీఎం ఆదేశాలతో విద్యార్థుల్లో పెరుగుతున్న ఆసక్తి
• ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో స్పోర్ట్స్ స్కూల్
• ఉమ్మడి జిల్లాలో రెండు' ఏర్పాటు చేసే అవకాశం
• ఔత్సాహిక క్రీడాకారులకు ప్రయోజనం

క్రీడాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా రాష్ట్రంలోని ప్రతి లోక్ సభ నియోజకవర్గంలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు దిశగా చర్యలు చేపడుతోంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో క్రీడావర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న క్రీడాకారుల ఆశలు త్వరలోనే నెరవేరే అవకాశం ఉంది.



నవతెలంగాణ-మహబూబ్ నగర్

స్పోర్ట్స్ స్కూళ్లలో చిన్నతనంలోనే విద్యార్థులకు నచ్చిన క్రీడలో శిక్షణ ఇచ్చి, వారి ప్రతిభ ఆధారంగా స్పోర్ట్స్ వర్సిటీలో వసతి కల్పించనున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ (హకీంపేట), కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలు ఉండగా 4వతరగతిలో ప్రవేశాల కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మొదట జిల్లాస్థాయి అనంతరం రాష్ట్ర స్థాయి సెలక్షన్స్ నిర్వ హిస్తున్నారు. రాష్ట్రస్థాయి సెలక్షన్ లో ప్రతిభ చాటిన విద్యార్థులు ఆయా క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలు పొందుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజక వర్గాల పరిధిలో రెండు స్పోర్ట్స్ స్కూళ్లు ఏర్పాటయ్యే అవకాశం ఉంది. స్పోర్ట్స్ స్కూళ్ల ఏర్పాటుతో మహబూబ్‌నగర్, వనపర్తి, జోగుళాంబ గద్వాల, నాగర్‌కర్నూలు, నారాయణపేట జిల్లాల్లో క్రీడాభివృద్ధికి మరింత అవకాశముంటుంది. ఇటీవల రాష్ట్రంలోని మూడు స్పోర్ట్స్ స్కూళ్లలో ఉమ్మడి జిల్లా నుంచి 29 మంది. విద్యా ర్థులు 4వ తరగతిలో ప్రవేశాలు పొందారు. రాష్ట్రంలోని ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుతో చాలా మంది చిన్నారులకు క్రీడల్లో శిక్షణకు అవకాశం లభిస్తుంది.

**మెరుగైన వసతులు....**


లోక్ సభ పరిధిలో ఏర్పాటయ్యే స్పోర్ట్స్ స్కూళ్లలో చిన్నారులకు మెరుగైన క్రీడా వసతులు అందుబా టులోకి వస్తాయి. ఆధునాతన భవనాలతో పాటు ఫుట్ బాల్ ,హాకీ మైదానాలు, అథ్లెటిక్స్ ట్రాక్, బాస్కెట్ బాల్, వాలీబాల్, కబడ్డీ ఇతర క్రీడల కోర్టులను ఏర్పాటు చేస్తారు. మొదట్లో జిల్లాస్థాయి అనంతరం రాష్ట్రస్థాయిలో ఎంపికలు నిర్వహించి, అందులో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు 4వ తరగ తిలో ప్రవేశం కల్పిస్తారు. స్కూల్లో చదువుతో పాటు క్రీడల్లో శిక్షణ ఉంటుంది. మొదట చిన్నారులకు ఫ్లెక్సిబిలిటీ తదితర అంశాల్లో పరీక్షించి,వారు ఏ క్రీడలో రాణించే అవకాశం ఉందో, అందులో నిష్ణాతులైన కోచ్ లతో ప్రత్యేక శిక్షణ ఇస్తారు. స్పోర్ట్స్ స్కూల్లో విద్యార్థులకు ఆహార పరంగా ప్రత్యేకమైన మెనూ అమలు చేస్తారు. డైటీషియన్ పర్యవేక్షణలో ప్రత్యేక భోజనం అంద జేస్తారు. క్రీడావిద్యార్థులకు పోషక పదార్థాల అవసరం మేరకు మెనూ నిర్ణయించి, అందుకు అనుగుణంగా భోజన సౌకర్యం కల్పిస్తారు.

**జిల్లా మైదానం క్రీడలకు కేంద్రం**

ఉమ్మడి జిల్లా కేంద్రమైన మహబూబ్ నగర్ నడిబొడ్డున ఉన్న జిల్లా క్రీడామైదానం ఇప్పటికే అనేక జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి క్రీడలకు కేంద్రంగా ఉన్నది. గత ప్రభుత్వం ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయి 16 రకాల క్రీడలు ఒకే చోట ఆడే విధంగా తీర్చిదిద్దారు. ప్రతిరోజు ఈమైదానములు పాఠశాల నుంచి కళాశాలలు. ఉద్యోగుల వరకు క్రీడలు ఇక్కడ జరుగుతాయి. పాత జిల్లా కేంద్రం కొంత క్రీడారంగంలో సరైన మార్గం చూపించేవారు లేక ఆర్థిక పరిస్థితులు సహకరించక క్రీడారంగంలో వెనుక బడి ఉన్నారన్నది పలువురు చర్చించుకుంటారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఈ ప్రాంతంలో అమలు అయితే గ్రామీణ ప్రాంతలలో చదువుకున్న నిరుపేద విద్యార్థు లలో క్రీడల పట్ల ఆసక్తి పెరిగి ముం దుకు వచ్చే అవకాశం ఉన్నది. ఈ నిర్ణయాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రభుత్వం కార్యరూపంలో పెట్టాలని పలువురు పేద అభిమానులు కోరుతున్నారు.

**పేద విద్యార్థులకు క్రీడా పాఠశాల ఒక సువర్ణ అవకాశం**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి నియోజకవర్గానికి ఒక క్రీడా పాఠశాల చెయ్యాలని ఆదేశించడం ఒక సువర్ణ అవకాశమని తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు మంచి శిక్షణ ఇచ్చి జాతీయస్థాయి కు ఎదిగే విధంగా తీర్చిదిద్ది అవకాశం ఉంటుందన్నారు. స్పోర్ట్స్ స్కూళ్లతో విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యా లను వెలికితీయ వచ్చు. ప్రస్తుతం ఆయా క్రీడల్లో అంతర్జాతీయ, జాతీయస్థాయిల్లో రాణిస్తున్న క్రీడాకారుల్లో చాలా మంది స్పోర్ట్స్ స్కూల్ నుంచి వచ్చిన వారే ఉన్నారు. స్పోర్ట్స్ స్కూళ్లతో చాలా మంది చిన్నారులకు ప్రయోజనం చేకూరుతుంది.



ఎం శ్రీనివాస్ ,డీవైఎస్ఓ.

## సోమవారం నుంచి మండల స్థాయి ప్రజావాణి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సోమవారం నుంచి మండల స్థాయి ప్రజావాణితో ఫిర్యాదుదారుల ప్రయాణ ఖర్చులు, తగ్గి సమయం ఆదా అవుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు అధికారులంతా పక్కన ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించింది. సంబంధిత మండలాలలో తహసిల్దార్, ఎంపీడీవోల పర్యవేక్షణలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఈ ప్రజావాణి కార్యక్రమం ఉంటుందన్నారు. ఎంపీడీవో కార్యాలయాలు లేని కౌకుంట్ల, మహమ్మదాబాద్ ,మూసాపేట్ మండలాలలో మాత్రం తహసిల్దార్ కార్యాలయంలో ఉంటుందన్నారు. రాజాపూర్ లో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ఎంపీఓలు, ఎంఈఓలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిడిపిఓలు, ఏపీఎంలు, ఏపీవోలు, సర్వేయర్లు, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి,మిషన్ భగీరథ ,ఎలక్ట్రిసిటీ తదితర శాఖల అసిస్టెంట్ ఇంజనీర్లు, ఫారెస్ట్ బీట్ అధికారులు,ఉద్యాన ,ఇతర అన్ని శాఖల మండల స్థాయి అధికారుల తోపాటు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె ఆదేశించారు. మండల స్థాయిలో ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే అలాంటి ఫిర్యాదుదారులు 15 రోజుల తర్వాత జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి రావాలని ఆమె సూచి ంచారు.

**రాజాపూర్** : మండల ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి.. ఎంపీడీవో మచ్చేందర్ గార్ల విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్, మహబూబ్‌నగర్ గారి ఆదేశాల మేరకు ప్రజల సమస్య లకు సంబంధించి అన్ని శాఖలకు చెందిన అర్జీలను పరిశీలించి, పరిష్కరించేందుకు ఉద్దేశి ంచిన "ప్రజావాణి కార్యక్రమం" ప్రతి సోమవారం మండల స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు అందు బాటులో ఉండలన్నారు. మండల ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని వారు కోరారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి



మహబూబ్‌నగర్‌లో..

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

అమెరికా దాని మిత్రదేశాలు చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా అభ్యుదయ వాదులంతా భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ పిలుపునిచ్చారు. శనివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో షహీద్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అమెరికా దాని మిత్రదేశాలు చేస్తున్న దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా అభ్యుదయ వాదులంతా భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్ర కాంత్, సీఐటీయూ నగర కన్వీనర్ రాజ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్, వర్ధగాలన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆంజనేయులు, మణికంత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

**మహమ్మదాబాద్/గండీడ్** :మండల పరిధిలోని శనివారం భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కేశవులు, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి,కళాశాలల విద్యార్థులతో కలిసి పల్లవి జూనియర్ కళాశాలలో,గండిడ్ విశ్వ భారతి జూనియర్ కళాశాలలో భగత్ సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన గొప్ప యోధుడని కొనియాడారు. భగత్ సింగ్ మార్గంలో నడవాలని,ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ,శివ,వేణు విద్యార్థులు పాల్గొన్నారు.



గండీడ్‌లో..



**మహబూబ్ నగర్** : నేటి తరం విద్యార్థులు భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహకార్యదర్శి సిరాజు అన్నారు. శనివారం సిటీకాంప్లెక్స్ వద్ద భగత్ సింగ్ విగ్రహానికి 117 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు రాజశేఖర్, లక్ష్మణ్, జిల్లా నాయకులు సురేష్, రాజేష్, మధు, భాను, రమేష్, వెంకటేష్. పాల్గొన్నారు.

## రక్తపోటు నివారణ పై అవగాహన ర్యాలీ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ప్రపంచ గుండె డే సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని శ్రీ హాస్పిటల్ వారు గ్రీన్‌మార్క్ మార్క్ ఫార్మా సమీపంగా శనివారం అధిక రక్తపోటు నియంత్రణ కోసం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ మౌనిక రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రతి ముగ్గురిలో ఒకరు అధిక రక్తపోటు భారిన పడుతున్నారని తెలిపారు. నియంత్రించాలంటే ప్రతి ఒక్కరూ మంచి ఆహార అలవాట్లు అలవరచుకోవాలన్నారు. ఉదయాన్నే యోగా,వాకింగ్ చేయాలన్నారు. ధూమపానం,మద్యపానం మానే యాలని తెలిపారు. క్రమం తప్పకుండా బీపీని చెక్ చేయించుకోవాలని సూచించారు. ఈ ర్యాలీ లో శ్రీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీలత రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఫార్మా ప్రతినిధులు అనిరుధ్, శివ పాల్గొన్నారు.



## ఎన్టీఆర్‌లో బతుకమ్మ సంబరాలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్




ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాల, ఎన్ఎస్‌యూఐ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. సందర్భంగా విద్యార్థినిలు బతుకమ్మలతో కళాశాలకు చేరుకొని ఆటపాటలతో హోరెత్తి ంచారు. సాంప్రదాయ దుస్తులు ధరించి రంగు రంగుల బతుకమ్మలను కళాత్మకంగా పేర్చి విద్యార్థినులు మహిళా అధ్యాపకులు విభిన్న రకాల పాటలతో బతుకమ్మల చుట్టూరా తిరుగుతూ చప్పట్లతో, కోలాటం వేస్తూ ఆడి పాడారు. బతుకమ్మ వేడుకలను తిలకించేందుకు స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రడ్డి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినిలను ప్రోత్సహి ంచారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ కళాశాలలో సంబరంగా వైభవంగా జరుపుకుంటున్న ఈ తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాల్లో విద్యార్థుల మధ్య పాల్గొంటున్నందుకు సంతోషంగా ఉం దన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి.రాజేంద్రప్రసాద్ తెలంగాణలోనే మొదటిసారిగా మా ఎన్టీఆర్ డిగ్రీ కాలేజీకి సివిల్ సర్వీసెస్ కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తూ జీవో రావడం హర్షించ దగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్, మధుసూదన్ శర్మ, మద్దిలేటి, డాక్టర్. ఎం. ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు.

## జీ.ఓ.25 ను సవరించాలి

• యూఎస్‌పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ




నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

అశాస్త్రీయమైన ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఉత్తర్వులు 25 ను సవరణ చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేసింది. శనివారం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన చేశారు. ఈ సందర్భంగా టీయూఎస్‌యూ టీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్. వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కే. రవి కుమార్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆదిత్య,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మహమూద్ మాట్లాడుతూ జి.ఓ.25 ను సవరి ంచిన తర్వాతనే ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలన్నారు. బదిలీ అయిన ఉపాధ్యా యులను వెంటనే రిలీవ్ చేయాలన్నారు. బోధనేతర పనుల నిమిత్తం ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు నియమించాలన్నారు. అంతరం కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు నారాయణమ్మ,శ్రీశైలం,ఉమాదేవి,కనకమ్మ, శంకర్, ఖాదరయ్య, విజయలక్ష్మి, శివరాజ్,నరేష్,అజయ్,సంధ్యారాణి, కురుమయ్య నాగమద్దిలేటి,వామన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా పేరుతో ప్రజలను భయపెట్టొద్దు : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ పట్టణం లోని పెద్ద చెరువు చుట్టూ ఉన్న ఇండ్ల హైడ్రా పేరుతో కొందరు వ్యక్తులు పోలుస్తారని భయపెడుతున్నారని సీపీఐ(ఎం) నాయకులు అన్నారు. శనివారం సీపీఐ(ఎం) నాయకులు చంద్రకాంత్, రాజ్ కుమార్,వర్ధగాలన్న కలెక్టర్‌ను కలిశారు. పెద్దచెరువు చుట్టూ పెద్ద కట్ట నిర్మించారని దూరంగా మురికి కాల్వ ఉందన్నారు. ఇండ్లు కూలుస్తారనే భయాన్ని తొలగించి జగ్జీవన్‌రామ్‌నగర్, ఆర్టీసీ బస్టాండ్,పీర్లబావి, న్యూటౌన్ ప్రాంతాలల్లో సమగ్ర విచారణ జరిపించి పేదలకు న్యాయం చేయాలని కోరారు.

## సీతాఫల గుజ్జు తయారీపై మహిళా సంఘాలకు శిక్షణ

నవతెలంగాణ-నవాబ్‌పేట

పాలమూరు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ నవాబుపేట్ మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో సీతాఫల గుజ్జు తయారీ కేంద్రం సంబంధించి మండల సమైక్య ఈసీ నెంబర్లకు వివోఏలకు గుజ్జును తీసే విధానంపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు డీఆర్డీఓ బోజప్ప హాజరై సీతాఫలాల గుజ్జు తయారు కేంద్రంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణా కార్యక్రమంలో సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం జీవరత్నం సెర్ప్ పీఎం ఉమాపతి బెనిషా సీఈవో వినిరుద్ సెర్ప్ పీఈ దామోదర్ జేపీఈ సౌజన్య మండల మహిళా అధ్యక్షురాలు బాలమణి సెక్రటరీ డీపీఎం ఏపీఎంసీసీలు కృష్ణ రామాంజ నేయులు సీతాఫలాల సేకరణ కార్యక్రమం ప్రారంభించి మొదటి రోజు 100 కిలోలు కొనుగోలు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఈసీ మెంబెర్స్ వీఓఏలు ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
ఆదివారం | సెప్టెంబర్ 29, 2024 | www.navatelangana.com


## లోక్ అదాలత్‌లో 176 కేసులు పరిష్కారం



**నవతెలంగాణ-ఆత్మకూర్**

ఆత్మకూరు పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 176 కేసులు పరిష్కరించినట్లు జడ్జి ఎస్.శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిమినల్ 24, సివిల్ 1, అడ్మిషన్స్ (ఇరు పక్షాలు) రాజీ పడినవి147, బ్యాంకు పీఎల్సీలు 4 మొత్తం 176 కేసులు పరిష్కరించనట్లు తెలపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ కమిటీ సభ్యులు, న్యాయవాదులు డి.అశోక్‌కుమార్, వై.విజయభాస్కర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు తిప్పారెడ్డి, సి.రామేశ్వర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు మొగిలి గంగాధర్ గౌడ్, జీకే.రాములు, శంకర్‌లింగం, ముక్తేశ్వర్, సాయికృష్ణ, రామ్‌చందర్, లోక్ అదాలత్ సిబ్బంది విద్యావతి, రాణి, కోర్టు కానిస్టేబుల్స్ బాలరాజు, జహీర్, కక్షిదారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**నవతెలంగాణ-వీపనగండ్ల**

మండల పరిధిలోని కల్వరాల జెడ్పీ హెచ్ఎస్ విద్యార్థినులు రుషితా, సుమేరా, భవ్యశ్రీ రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు రాజవర్ధనాచారి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారధి ఫౌండేషన్, సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో చిన్నకుటుంబాల ఆవశ్యకత అనే అంశంపై ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో వారు పాల్గొని జిల్లా స్థాయిలో గెలుపొంది, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో పాటు వారికి మార్గదర్శకులుగా ఉన్న ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, జితేందర్‌ను అభినందించారు.

## మెరుగైన విద్యనందించడమే లక్ష్యం

- తన నిధులన్నీ విద్యరంగానికి కేటాయిస్తాం
- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**నవతెలంగాణ-పాన్‌గల్**

ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు మెరుగైన విద్యనందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం ఆయన పాన్‌గల్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నతపాఠశాలను సందర్శించి విద్య బోధన, పాఠశాలలోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రైవేటుకు ధీటుగా బోధన అందించినప్పుడే ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కల్గుతుందని ఉపాధ్యాయులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించిందని వాటితో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్య నందించాలని ఆదేశించిందన్నారు. సంవత్సరానికి తనకు వచ్చే నిధులు రూ.10 కోట్లను నియోజకవర్గంలో విద్యారంగంపై ఖర్చు చేస్తానన్నారు. ప్రతి పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం నిధులు కేటాయించానన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తేగా స్పందించిన ఆయన తమ నిధుల నుండి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్య క్రమంలో జిల్లా విద్యాధికారి, జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవో, మండల ఇంచార్జ్ విద్యాధికారి, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ సభ్యులుగా ఇద్దరి ఎంపిక



**నవతెలంగాణ-ఆత్మకూరు**

ఆత్మకూరు పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు లోక్ అదాలత్ కమిటీ సభ్యులుగా దివాన్జీ అశోక్‌కుమార్, వై. విజయ భాస్కర్‌రెడ్డి ఎంపికైనట్లు లోక్ అదాలత్ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని తోటి న్యాయవాదులు, పట్టణ ప్రజలు అభినందించారు.

## తహసీల్దార్‌కు సన్మానం



ఎమ్మార్వోను సన్మానిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు

**నవతెలంగాణ- ఆత్మకూర్**

ఆత్మకూరు తాసిల్దార్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన షేక్ చాంద్ పాషాను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, నియోజకవర్గం యువజన సంఘం నాయకులు తులసి రాజు, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, ఎన్ఎస్‌యూఐ, నాయకులు జుబేర్, నాయకులు మనివర్ధన్ రెడ్డి, చికెన్ వెంకటన్న, ప్రహ్లాద్, గద్వాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారికి..



ఎంఈవోను సన్మానిస్తున్న మండల బీఆర్ఎస్ నాయకులు

**నవతెలంగాణ- ఆత్మకూరు**

ఇటీవల మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన బాలరాజ్‌ను శనివారం మండల బీఆర్ఎస్ నాయకులు ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సుజాత, మండల పంచాయతీ అధికారి శ్రీరామ్‌రెడ్డి, సిఆర్పీ సౌమ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, నాయకులు మోసిన్, ఆనంద్ గౌడ్, నరసింహులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**నవతెలంగాణ -మరికల్**

మరికల్ మండల కేంద్రంనికి చెందిన గూప్ప నవనీత్ గుప్తా నర్సిములు కు రూ.45500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నారాయణపేట జిల్లా నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి శనివారం అందజేశారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షులు బిల్లాంది వీరన్న , మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, యరుగటి పల్లి తిరుపతయ్య, మల్ రెడ్డి , సీమ రాములు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహనీయుల జయంతి

**నవ తెలంగాణ- అలంపూర్**

అలంపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు శనివారం భగత్ సింగ్, గుర్రం జాషువా జయంతులను సమ సమాజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.భగత్ సింగ్, గుర్రం జాషువాల నుండి దేశభక్తి మత సామరస్యం వంటి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సమ సమాజ సేవా ప్రతి ట్రస్ట్ నాయకులు మాట్లాడుతూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నందు, నాగరాజు, నరసింహ, రాజు, ఆశన్న, బాబు, అయ్యప్ప, మౌలాలి, మద్దిలేటి, జయన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని
# ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- రేపు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా
- అన్ని రంగాల కార్మికులు తరలిరావాలి
- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్




సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాలడుగు భాస్కర్

**నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి**

కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం ఎం.రాజు అధ్యక్షతన ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ కార్మికు లను పర్మినెంట్ చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలంటూ సోమవారం దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా అన్ని రంగాల కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులు సోమవారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని ధర్నాలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. మున్సిపల్ వర్కర్స్, గ్రామ పంచయతీ వర్కర్స్, మిషన్ భగీరథ కార్మికులు, ఆసుపత్రి ఔట్సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులు, వనపర్తి మెడికల్ కళాశాల ఔట్సోర్సింగ్ కార్మికులు, ఆరోగ్యశ్రీ ఉద్యోగులు, అగ్రికల్చర్ ఆఫీసు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ఎస్సీ కార్పొరేషన్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో మూడు లక్షల మంది పర్మినెంట్ ఉద్యోగులు, 40వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు, 90వేల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. వనపర్తి జిల్లా ఆసుపత్రిలో 148 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు స్వీపర్స్, సెక్యూరిటీ గార్డ్స్, పేషంట్‌కేర్, సూపర్‌వైజర్ తదితర కేటగిరిలో పనిచేస్తున్నారన్నారు. వీరికి రూ.11,500 మాత్రమే వేతనం ఇస్తున్నారని, అందులో పీఎఫ్, ఈఎస్ఐకి రూ.800 కట్ చేస్తున్నారన్నారు. అలాగే సూపర్వైజర్లకు రూ.13వేలు వేతనం ఇస్తూ పీఎఫ్, ఈఎస్ఐకి రూ.1,080 కట్ చేస్తున్నారన్నారు. 45 మంది 15 సంవత్సరాల నుంచి పనిచేస్తుండగా 103 మంది రెండు సంవత్సరాల నుంచి పని చేస్తున్నారన్నారు. వారికి ఆగస్టు నెల వేతనం ఇవ్వలేదన్నారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ జిల్లాలోని ఏబీడీ కంపెనీ, కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ, కనిమెట్ట పాలకేంద్రం, సోలార్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, రైస్, ఆయిల్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలో 100 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పని చేస్తున్నారని వారికి రెండు నెలల జీతాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఏజెన్సీ ద్వారా వేతనాలు ఇస్తుండడంతో ఎప్పుడు వస్తాయో తెలియని అయోమయ పరిస్థితిలో కార్మికులు ఉన్నారన్నారు. మహిళా ఉద్యోగులకు టాయిలెట్స్, రెస్టు రూములు లేవన్నారు. ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ఉద్యమాల గురించి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, కే.సునీత, జిల్లా సహాయ కార్యదర్శులు ఆర్.ఎస్.రమేష్, ఏ.బుచ్చమ్మ, జీ.మదన్, సూర్యవంశం రాము తదితరులు పాల్గొన్నారు.

## యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- మున్సిపల్ వైస్ చైర్మన్ జీ.ఎస్.గోపి



భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

**నవతెలంగాణ-ఆత్మకూర్**

యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జీ.ఎస్. గోపి అన్నారు. అమరచింత పట్టణంలో శనివారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై డీవైఎఫ్ నాయకులతో కలిసి భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకు ముందు డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి.రాఘవేంద్ర సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకొచ్చిన బ్రిటిష్ ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ భగత్ సింగ్ ఆనాడే పార్లమెంట్‌లో పొగ బాంబులు వేసి పారిపోకుండా అరెస్టై కోర్టులో తమ వాదనలను వినిపించారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్23 ఏళ్ల వయస్సులోనే ఉరి కంబాన్ని ముద్దాడరన్నారు. జలియన్‌వాలాబాగ్ ఘటనతో తీవ్ర కలత చెందిన భగత్‌సింగ్ డయ్యార్ అనే బ్రిటీష్ పోలీస్ అధికారిని చంపే వరకు నిద్రపోలేదన్నారు. ఇలా భగత్ సింగ్ యువతలో ఉత్తేజం నింపి బ్రిటీష్ పాలకులను గడగడలాడించిన వ్యక్తి భగత్ సింగ్ అని కొనియాడారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ప్రాణాలు వృధా కాలేదన్నారు. నేటి యువత భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని, డ్రగ్స్ లాంటి దురలవాట్లకు దూరంగా ఉండి, ఉద్యోగ ఉపాధి సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బుచ్చన్న, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్, డీవైఎఫ్ఐ నాయకులు నేపోల్ కర్ణ, మోహన్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ కోసం సీఎంకు లేఖ

- సీనియర్ న్యాయవాది తిప్పారెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న తిప్పారెడ్డి

**నవతెలంగాణ-ఆత్మకూరు**

ఆత్మకూరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ చేయడం మరియు సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ పంపినట్లు ఆత్మకూరు బార్ అసోసియేషన్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది తిప్పారెడ్డి తెలిపారు. శనివారం ఆయన కోర్టు ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూరు బార్ అసోసియేషన్ నుండి ముఖ్యమంత్రికి ఆత్మకూరు రెవెన్యూ డివిజన్, సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని లేఖ పంపినట్లు ఆయన తెలిపారు. ఈ లేఖ ప్రతులను విలేకరులకు అందజేశారు. ఈ లేఖలోని ప్రధాన విషయాలను ఆయన తెలియజేశారు. ఆత్మకూరు ఇదివరకు పెద్ద పట్టణ, తాలూకా కేంద్రం, అయితే ఇటీవల కొత్త మండలాలు జిల్లాల ఏర్పాటుతో ఆత్మకూరు చిన్న పట్టణంగా మారిపోయిందన్నారు. కావున ఆత్మకూరు న్యాయవాదులు మరియు ప్రజలు వివిధ గ్రామాల ప్రజలు ప్రధానంగా ఆత్మకూరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని, సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని ఈ కోర్టుకు అనుబంధంగా కొత్తకోట, మదనాపూర్, అమరచింత,పెబ్బేరు మండలాలను చేర్చాలని పేర్కొన్నట్లు ఆయన తెలి పారు. ఆత్మకూరు ప్రజలు కొత్త రెవెన్యూ డివిజన్ కోసం చాలా రోజుల నుంచి డిమాండ్ చేస్తు న్నారన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ , పార్ల మెంట్ఎన్నికల సందర్భంగా నాయకులు హామీ ఇచ్చారని కావున ఆత్మకురు ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని సీఎంను కోరినట్లు తెలి పారు. ఈ లేఖ ప్రతులను తెలంగాణ రాష్ట్ర ప్లానిం గ్ కమిషన్ వైస్ చైర్మన్ జిల్లేల చిన్నారెడ్డి, మక్తల్ శాసనసభ్యుడు వాకిటి శ్రీహరి, వనపర్తి శాసనసభ్యులు మెఘా రెడ్డికి పంపినట్లు ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ బార్ అసోసియేషన్ సభ్యులు సి రామేశ్వర్ రెడ్డి, డి అశోక్ కుమార్, జీకే రాములు,వై విజయభాస్కర్ రెడ్డి, మొగిలి గంగాధర్ గౌడ్, సాయి కృష్ణ, శంకర్ లింగం, ముక్తేశ్వర్, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పర్యవేక్షణలో రాజీ పడొద్దు

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్
- అచ్చంపేట డీఎస్పీ కార్యాలయం తనిఖీ



ఎస్పీకి స్వాగతం పలుకుతున్న స్థానిక డీఎస్పీ శ్రీనివాసులు

**నవతెలంగాణ- అచ్చంపేట**

శాంతి భద్రతల పర్యవేక్షణలో రాజీ పడవద్దని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. శనివారం అచ్చంపేట డీఎస్పీ కార్యాల యాన్ని ఆయన తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా అచ్చం పేటలోని డిఎస్పీ కార్యాలయమును పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. అచ్చంపేట పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బం దితో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట డీఎస్పి పి.శ్రీనివాస్, అచ్చం పేట సీఐ జి.రవీందర్, అమ్రాబాద్ సీఐ శంకర్, అచ్చంపేట డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం :ఎస్సై రాణి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్సై రాణి

**నవతెలంగాణ- వీపనగండ్ల**

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని ఎస్సై రాణి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఎస్‌జీఎఫ్ మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లోని 8 పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా ఖోఖో అండర్ 14 బాలుర విభాగంలో మొదటి బహుమతి వీపనగండ్ల జెడ్పీహెచ్ఎస్ బాలుర, రెండవ బహుమతి జెడ్పీహెచ్ఎస్ బొల్లారం విద్యార్థులు, బాలికల విభాగంలో మొదటి బహుమతి జెడ్పీహెచ్ఎస్ తూముకుంట, రెండో బహుమతి జెడ్పీహెచ్ఎస్ కల్వరాల విద్యార్థులు, కబడ్డీ అండర్ 14 బాలురు విభాగంలో మొదటి బహుమతి జెడ్పీహెచ్ఎస్ బాలురు పాఠశాల, రెండవ బహుమతి జెడ్పీహెచ్ఎస్ కల్వరాల, కబడ్డీ అండర్ 17 బాలుర విభాగంలో మొదటి బహుమతి జెడ్పీహెచ్ సంగినేనిపల్లి, రెండో బహుమతి జెడ్పీహెచ్ఎస్ కల్వరాల, బాలికల విభాగంలో మొదటి బహుమతి జెడ్పీహెచ్ఎస్ తూముకుంట, రెండో బహుమతి వీపనగండ్ల జెడ్పీ హెచ్ఎస్, వాలీబాల్ అండర్ 17 బాలుర విభాగంలో మొదటి బహుమతి జెడ్పీహెచ్ఎస్ సంగినేనిపల్లి, రెండవ బహుమతి జెడ్పీహెచ్ఎస్ కల్వరాల విద్యార్థులు గెలుపొందారు. విజేతలకు శుక్రవారం రాత్రి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్సై రాణి ముఖ్య అతిథిగా హాజరై ఎంఈఓ నరసింహ, మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య యాదవ్‌తో కలిసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్య క్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, రఘు, ఉపాధ్యా యులు ఆనంద్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కురుమూర్తి, బలరాం, సీఆర్పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



ఫోన్ అందజేస్తున్న ఎస్సై శేఖర్‌రెడ్డి

**నవతెలంగాణ- మదనాపురం**

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన కార్తిక్ కొన్ని రోజుల కిందట తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీంతో సీఈఐఆర్ సహాయంతో ఫోన్‌ను ట్రేస్ చేసి స్వాధీనం చేసుకొని శనివారం బాధితుడికి అందజేసినట్లు ఎస్సై కర్ని శేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు ఎస్సై, పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపాడు.

## స్వర్ణోత్సవాల గోడ పత్రిక విడుదల

**నవతెలంగాణ- ఆత్మకూర్**

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభ గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి ప్రదర్శన, అనంతరం ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించే సభకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు సి.రాజు, కే.రాజన్న, పీడీఎస్‌యు జిల్లా నాయకులు ఎస్ . సంజయ్, మణికంఠ, అనిల్, నవీన్‌చారి, జగదీష్, ఐఎఫ్ టీయూ నాయకులు జిలాని తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

## బస్తీ దవఖాన ఫర్నిచర్ ధ్వంసం



**నవతెలంగాణ -ఆత్మకూర్**

ఆత్మకూరు పట్టణంలోని జాతర మైదానంలోని బస్తీ దవాఖాన ఫర్నిచర్‌ను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు వైద్య సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దవాఖాన తాళం, తలుపులను విరగొట్టి గదిలోని వస్తువులను చిందరవందరం చేశారు. శనివారం ఉదయం విధులకు వచ్చిన ఆశ కార్యకర్తలు విరిగిపడ్డ తాళం, తలుపులను చూసి వైద్యాధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తెలిపారు.

## జాతీయ మూడవ లోకదాలత్ న్యాయ విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ-కందనూలు




రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మూడవ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు హాజరై మాట్లాడుతూ జిల్లాలో కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ సహా 10 లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేశామన్నారు. క్రిమినల్ కేసులు ఈ లోల్ అదాలత్ ద్వారా కక్షిదారులు అధిక సంఖ్యలో పాల్గొని కేసులను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సబిత, మౌనిక ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, మమత రెడ్డి ఫస్ట్ జ్యుడీషియల్ జూనియర్ సివిల్ జడ్జి, ఎస్.శ్రీనిధి సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్, న్యాయవాదులు, పోలీస్, కోర్టు సిబ్బంది, ఎక్సైజ్ బ్యాంకు బీఎస్ఎన్ఎల్ ఎలక్ట్రిసిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ

నవతెలంగాణ-వెల్దండ



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను మల్టీ జోన్ 2 ఐజీ సత్యనారాయణ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులన్నీ పరిశీలించారు. నేరాల గురించి, రోడ్ యాక్సిడెంట్లు, చోరీలో గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐజీ మాట్లాడుతూ గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమ ఇసుక రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని ఆదేశించారు. ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచిచారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, పని తీరును అభినందించారు. ఐజీ వెంట కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు, వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి, సిబ్బందిఉన్నారు.

## 'ప్రజా పాలనన్నారు.. పాత పథకాలు తీసేస్తున్నారు'

నవతెలంగాణ-తిమ్మాజిపేట

ప్రజా పాలనన్నారు.. పాత పథకాలు తీసేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, వేణుగోపాల్ గౌడ్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఆడబిడ్డల కోసం ప్రతి ఏడాది కోటి బతుకమ్మ చీరలు పంపిణీ పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం పండుగ సమీపిస్తున్న ఇప్పుటి వరకు చీరల పంపిణీ ఊసేలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలోనే బతుకమ్మ చీరలకు మంగళం పాడడంపై సర్వత్ర విమర్శలు వెల్లు వేత్తుతున్నాయన్నారు. సమావేశంలో నాయకులు పి.స్వామి, కొత్త వెంకటేష్, ప్రశాంత్, కాళ్ళ రాజు, గాలి రాజు, హైమద్ కులేది, శివ, కృష్ణయ్య, బాలరాజు పాల్గొన్నారు.

## ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా అత్యవసర సరకు రవాణా

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా పట్టణ, పరిసర ప్రాంత ఉద్యోగ, వ్యాపార, ముఖ్యంగా రైతులకు టీజీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా మీకు ప్రతి పట్టణం నుండి మండలం వరకు అత్యవసర సరుకు రవాణా కొరకై మేము మీ అవసరాలకు అనుగుణంగా బుకింగ్ కౌంటర్లు అందుబాటులో వుంచాం. ఇంకా ఏమైనా మండలాలు మిగిలినవి వుంటే ఆసక్తి వున్న వారు క్రింద తెలియజేసిన నంబర్స్‌కి ఫోన్ చేయగలరు. ప్రస్తుతం నడుస్తున్న కౌంటర్లు, వాటి ఫోన్ నంబర్స్.. నాగర్‌కర్నూల్-7013155019, కల్వకుర్తి-9398907831, అమంగల్-9951630659, వెల్దండ-9912151678, అచ్చంపేట-9603071924, తెల్కపల్లి-9948589688, డిండి-9963595323, అమ్రాబాద్-9398547681, లింగాల-9392522278, కొల్లాపూర్-9010910776, పెంట్లవెల్లి-7013102950, సింగోటం-9182122071, పెద్దకొత్తపల్లి-8498998920, కల్వకోల్-9705281454. ఈ విషయాన్ని గమనించి మీ వస్తువు ఆత్యవసరాన్ని మా 'టీజీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్' ఆదరించి తద్వారా బుకింగ్ చేయించు కొని తెలంగాణ, ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో మా యొక్క సేవలను పొందాలని లాజిస్టిక్స్ ఏటీఎం, ఎంబీఎస్ఆర్ ఇసాక్ బిన్ మహమ్మద్ తెలిపారు.

## అక్టోబర్ 3 నుంచి ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలు

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ సప్లమెంటరీ పరీక్షలను అక్టోబర్ 3 నుంచి 9 వరకు నిర్వహించనున్నట్టు డీఈఓ గోవిందరాజులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్ఎస్‌సీ, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలను జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే అక్టోబర్ 16 నుంచి 23 వరకు నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయా మండలాల ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ల వద్ద ఉన్న హాల్ టికెట్లను తీసుకోవాలని, మరిన్ని వివరాలకు జిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ శివప్రసాద్ సంప్రదించాలన్నారు.

## టాస్క్ సీఓఓ రాఘవేందర్ రెడ్డికు సన్మానం

**వెల్దండ :** టాస్క్ సిఓఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నీ గుండాల అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని టాస్క్ కార్యాలయంలో శనివారం కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ సందీప్ రెడ్డి, కమిటీ సభ్యులు అంజయ్య, లింగం, అర్చకులు కృష్ణయ్య, నరహరి, శివ ప్రసాద్, సురేష్, సంతోష్, ఈవో ప్రసాద్, శ్రీకాంత్ రెడ్డి, మిరియాల రాజయ్య తదితరులున్నారు.

## 'వ్యాధులు ప్రబలంకుండా జాగ్రత్తలు తీసుకోవాలి'

**వంగూరు :** మండలంలోని వెలమలపల్లి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశామని సిహెచ్ఓ సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ పద్మ, హెల్త్ అసిస్టెంట్ మేషక్, ఏఎన్ఎంలు చంద్రకళ, భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి అంజలి, అంగన్వాడీ టీచర్ శిరీష, ఆశా కార్యకర్త పద్మ తదితరులు పాల్గొన్నారు.

## 'సంపూర్ణ పోషకాహారాన్ని అందించడమే లక్ష్యం'

**కొల్లాపూర్ :** సంపూర్ణ పోషకాహారాన్ని, ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా పోషణ్ అభియాన్ నిర్వహిస్తున్నామని కొల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షురాలు మేకల రమ్య నాగరాజు తెలిపారు. శనివారం పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పోషణ్ అభియాన్ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సీడీపీఓ వెంకటరమణమ్మ, ఏసీడీపీఓ అనంతలక్ష్మి, డాక్టర్ రోహిత్, కొల్లాపూర్ ఎంపీడీవో మనోహర్, హెల్త్ సూపర్వైజర్ వెంకటమ్మ, జిల్లా ఉమెన్ హబ్ సునిత, అనిత, అంగన్వాడీ అధికారులు, టీచర్లు, ఆయాలున్నారు.

## ఓటర్ లిస్టును సరిచూసుకోవాలి : ఎంపీడీఓ

**ఊరుకొండ :** మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో ఓటర్ లిస్ట్ సరిచూసుకోవాలని.. ఓటర్ లిస్టులో తప్పిదాలు దొర్లకుండగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఊర్కొండ రైతు వేదికలో అంగన్వాడీ టీచర్స్ నిర్వహించిన పోషణ్ అభియాన్‌లో పాల్గొని అంగన్వాడీ కేంద్రాలకు వచ్చు చిన్నారులకు నాణ్యమైన భోజనం, పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ అరుణ, ఏపీవో నర్సిములు, ఎంపీడీవో కార్యా లయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'వ్యక్తిగత పరిశుభ్రతలు పాటించాలి'

**తాడూరు :** వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఎంపీడీవో బ్రహ్మచారి అన్నారు. శనివారం స్వచ్ఛత హి సేవలో ఆయన మాట్లాడుతూ వ్యక్తి గత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతపై కిషోర్ బాలికలకు, అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, సీసీ లక్ష్మణ్ ఉన్నారు.

## హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలను.. కొల్లాపూర్‌లోనే ఏర్పాటు చేయాలి

**కొల్లాపూర్ :** హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలను కొల్లాపూర్‌లోనే ఏర్పాటు చేయాలని పీయూజేఏసీ చైర్మన్ బత్తిని రాము అన్నారు. శనివారం కొల్లాపూర్ పీజీ కళాశాలలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి దాసు, బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకులు శేఖర్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు భరత్ యాదవ్, విద్యార్థి నాయకులు కృష్ణ, సుమన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'పత్తికి గిట్టుబాటు ధర రూ.12వేలు పెంచాలి'

**తాడూరు :** పత్తికి గిట్టుబాటు ధర పెంచాలని బీఎంపీ పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ డిమాండ్ చేశారు. బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని సిర్సవాడ, ఐతోలు, ఇంద్రకల్ గ్రామాలలోని పంటచేలను సందర్శిస్తూ రైతులకు పరిస్థితులను తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఎంపీ అసెంబ్లీ ఇంచార్జ్ నరిగె నరెందర్, జిల్లా కన్వీనర్ కల్మూరి శేఖర్, ఓయూ స్టూడెంట్ ఓం ప్రకాష్ తదితరులున్నారు.

## సూర్య బాలగౌడ్‌కు మంత్రి జూపల్లి నివాళులు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండలం పరిధిలోని వెన్నచర్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పెద్ద అన్న సూర్య బాల గౌడ్ పది రోజుల క్రితం గుండెపోటుతో మరణించాడు. శనివారం సూర్యబాల గౌడ్ దశదిన కర్మకు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, ఆహ్వానం మేరకు ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, రాష్ట్ర పీసీసీ కార్యవర్గ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు, గతంలో జిల్లా డీహెచ్ఎంఓగా పనిచేసిన డాక్టర్ సుధాకర్ లాల్ గ్రామానికి వచ్చి సూర్యబాల గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, సింగిల్ విండో అధ్యక్షులుబుడుగు శ్రీనివాసులు, వైస్ చైర్మన్ మెరుగు రాజు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు, సీపీఐ సీనియర్ నాయకులు కందాల రామకృష్ణ, మాజీ సర్పంచులు, మాజీ జడ్పీటీసీ, ప్రజాప్రతితులు పాల్గొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ ఫోరం జాతీయ అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు సూర్య బాలగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయనతో పాటు మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, అధ్యక్షుడు కాశన్న, కవి, రచయిత సుబ్బయ్య, అధ్యాయక వేదిక కన్వీనర్ దినకర్ ఫోరం సభ్యులు రాజు తదితరులున్నారు.

# యువత సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను యువత కాపాడాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్‌లో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై యువజన ఉత్సవాలను ప్రారంభించారు. జానపద కళాకారులు రాములు, కళాకారుని పద్మాలయలను శాలువాతో సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యాలను కలెక్టర్ తిలకించారు.



అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ దాగి ఉంటుందని, దానిని బయట తీయటానికి యువజన ఉత్సవాలు ఉపయోగపడతాయన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువత తలుచుకుంటే సాధించనిది ఏమీ లేదన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలన్నారు. మండల స్థాయిలో వివిధ జానపద కళల్లో ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ సాధించేలా కృషి చేసి జిల్లాకు జాతీయస్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం నాయక్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ పాండు, డిఎస్ఓ రాజశేఖర్ రావు, జానపద కళాకారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి'

**వంగూరు :** మండలంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో జరుగుతున్న అభివృద్ధి చివరి దశ నిర్మాణ పనులను అత్యంత వేగంగా చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి కొండారెడ్డిపల్లిలో పర్యటించి లైబ్రరీ, పాలశీతలీకరణ కేంద్రం, గ్రామ పంచాయతీ, బీసీ కమ్యూనిటీ హాల్, వెటర్నరీ ఆస్పత్రి, రైతు వేదికలో జరుగుతున్న పనులను పరిశీలించి, పనుల పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటన కోసం హెలిపాడ్ స్థలాన్ని సైతం కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో కొండారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్ల విస్తరణ, లైటింగ్, సోలార్ విద్యుత్ వంటి అభివృద్ధి పనులను రానున్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఏ ఏ దశలో ఏ పనులు జరుగుతున్నాయని,వాటిని రానున్న ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారన్న విషయాలను కలెక్టర్ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. చివరి దశలో కొనసాగుతున్న నిర్మాణ పనులన్నీటిని అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన సోలార్ విద్యుత్ పనులను రేపటి నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామంలోని ప్రతి ఇంటి పైకప్పుపై సోలార్ ప్లేట్ల బిగింపు పనులను ప్రారంభించాలని ఆదేశించారు. దసరా నాటికి కొండారెడ్డిపల్లి రాష్ట్రంలోనే ఒక మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే గ్రామంలో కొనసాగుతున్న దేవాలయ పనుల పురోగతి తదితర వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, అభివృద్ధి పనుల నోడల్ అధికారి డాక్టర్ జివి.రమేష్, పీడీ డీఆర్డీఏ చిన్న ఓబులేసు, జిల్లా విద్యుత్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, వంగూరు మాజీ జెడ్పిటిసి కెవిఎస్.రెడ్డి, మండల అధ్యక్షులు పండితు రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# రెబిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

రెబిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన ఉచిత రెబిస్ వ్యాధి నిరోధక టీకాలు, వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడారు. జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులు ఎంతో ప్రమాదకరమైనవని, వాటిపట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా కుక్కల నుంచి వచ్చే రెబీస్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెంపుడు కుక్కల యాజమానులకు రెబిస్ వ్యాధి పట్ల అవగాహన కల్పించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. కుక్కలకు వ్యాధి నిరోధక టీకాను క్రమం తప్పకుండా వేయించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, పశుసంవర్ధక శాఖ అధికారి జీవీ రమేష్, డీఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి ఆర్డీవో శ్రీను నాయక్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**బిజినేపల్లి :** మండలంలోని పాలెం గ్రామంలోని ఎస్వీ (శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల)లో కుక్క కాటు వలన జరిగే అనర్థాలు ఎలా ఉంటాయి. తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటని కళాశాల విద్యార్థులకు జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట దాసు వివరించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ మాధురి హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహులు, హెల్త్ సూపర్వైజర్ బాదం రాజేశ్వర్, హెల్త్ అసిస్టెంట్ కూన గోవర్ధన్, ఆశ వర్కర్ వరలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి, లెక్చరర్ నరసింహం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ జయంతి

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ 117వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. తారా సింగ్ మాట్లాడుతూ అతిచిన్న వయసులో బ్రిటిష్ సామ్రాజ్యంపై విరోచిత పోరాటం చేసి దేశానికి స్వతంత్రమే లక్ష్యంగా ఉరి కంబానీ ఎగతాళి చేస్తూ స్వతంత్రం కోసం పోరాడిన గొప్ప విప్లవకారుడని వారన్నారు. తక్షణమే భగత్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని, పాఠ్యాంశాల్లో భగత్ సింగ్ జీవిత చరిత్రను చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువత పోరాడాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కుర్మయ్య, అభినవ్, గిరిధర్, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**అచ్చంపేట :** అచ్చంపేట పట్టణంలోని చైతన్య డిగ్రీ కళాశాలలో శనివారం భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా డీవైఎఫ్ఐ అచ్చంపేట డివిజన్ కమిటీ అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ రవి, వర్ధం సైదుల్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది నవీన్, శరత్, వెంకటయ్య, లక్ష్మణ్, డివైఎఫ్ఐ నాయకులు హరి, మహేష్, రామకోటి, విద్యార్థులు పాల్గొన్నారు.

**పెంట్లవెల్లి :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం భగత్ సింగ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు తరుణ్, మండల నాయకులు పాల్గొన్నారు.



అచ్చంపేటలో..

**తెలకపల్లి :** మండల కేంద్రంతోపాటు పరిధిలోని గౌరెడ్డిపల్లి తదితర గ్రామాలలో భగత్ సింగ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు సూర్య శంకర్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు అవుట వెంకటస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేశమోని ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బాలపీరు, సీఐటీయూ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ఎమ్మెల్సీ నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న)

నవతెలంగాణ-కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్రానికి రెడ్డి కులానికి చెందిన రేవంత్ రెడ్డి చివరి ముఖ్యమంత్రి అని పట్టభద్రుల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న) అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర బీసీ మహాసభ ఆధ్వర్యంలో శనివారం జరిగిన బీసీ సదస్సులో నవీన్ కుమార్‌తో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ బీసీల పక్షాన గట్టిగా నా గలం వినిపిస్తానన్నారు. మన ఓట్లు మందికి వేసి పింఛన్ కోసం వారి కాళ్ళ చుట్టూ తిరుగుతున్నామని ఈ పరిస్థితిలో మార్పు రావాలని కోరారు. రెడ్డి వెలమలకు 10 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి, సమాజంలో సగభాగానికి పైనఉన్న బీసీలకు ఎందుకు ఉండమని ప్రశ్నించారు. కోమటి కులస్తులు 4.5 లక్షల మంది ఉంటే ఒకే ఒక ఎమ్మెల్యే ఉన్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బీసీల రాజ్యమేనని ఆయన గుర్తు చేశారు. ఓటు అనే ఆయుధంతో రెడ్డి, వెలమలను చిత్తుగా ఓడించాలని సూచించారు. మన బిడ్డల భవిష్యత్తు కోసం మనం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీల డిక్లరేషన్ చేసిన విషయం ఆయన గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ డిక్లరేషన్‌ను ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో బిసి మహాసభ రాష్ట్ర నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, నాయకులు సదా నందం గౌడ్, రాజేందర్, గోపాల్ వివిధ మండలాల బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ



నవతెలంగాణ-ఊరుకొండ

ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీ.ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కృష్ణయ్యకు అందజేశారు. కార్యక్రమంలో ఊరుకొండ మండల గ్రామపంచాయతీ వర్కర్స్, ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు పరశురాములు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సహాయ కార్యదర్శి చంద్రయ్య, నారాయణ, బాలమ్మ, సత్యనారాయణ, జంగయ్య, పద్మ, శంకరమ్మ, చెన్నయ్య, ఎల్లయ్య, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే బాల్య వివాహాల నిర్మూలన : ఎం.శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-తెలకపల్లి

సమిష్టి కృషితోనే బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమని కోనేరు సంస్థ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కేకే.రెడ్డి పాఠశాలలో, కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో, కోనేర్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

అనంతరం రాకొండ ప్రాథమిక పాఠశాలలో బాల్య వివాహాలు లేని భారత దేశం కోసం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పోషక ఆహారం తీసుకోవాలి

నవతెలంగాణ-తాడూరు

పోషణ అభియాన్ పోషణ మాసం తాడూరు మండలంలోని రైతు వేదికలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బ్రహ్మచారి, ఐకేపీ ఏపీఎం శేఖర్, మెడికల్ ఆఫీసర్ అభిరామ్, ఐసీడీస్ సీడీపీఓ సంగీత, సూపర్ వైజర్స్ వనజ, పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ-బి హాస్టల్ పట్టించుకోని వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారా సింగ్

నవతెలంగాణ-కొల్లాపూర్

ఎస్సీ-బీ హాస్టల్‌ను పట్టించుకోని వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారా సింగ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణ కేంద్రంలోని ఎస్సీ-బి హాస్టల్‌లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్ స్థానికంగా లేకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని హాస్టల్లో అన్నం తిని విద్యార్థులకు రాత్రిపూట ఎవరూ లేకపోవడంతో బయటికి వెళ్లి పండుకుంటున్నారన్నారు. హాస్టల్లో మౌలిక సదుపాయాలు, కరెంటు సౌకర్యం లేకపోవడం, ఉన్న రూములకు కిటికీలు, తలుపులు లేకపోవడం, విద్యార్థులు కనీసం స్నానం చేసుకోవడానికి నీళ్లు లేనటువంటి పరిస్థితి హాస్టల్లో ఉందని బాత్‌రూమ్స్, మరుగుదొడ్లు శుభ్రం చేయక నెలలు గడిచాయన్నారు. సమయపాలన పాటించని వార్డెన్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడ ఉన్న వార్డెన్‌కు 60 కిలోమీటర్ల దూరంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో హాస్టల్ ఇన్చార్జి ఇవ్వడం వల్ల హాస్టల్‌కు వారానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే వస్తున్నారన్నారు. కావున తక్షణమే ఆయనకున్న ఇన్చార్జి హాస్టల్‌ను తీసేసి ఆయనపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి శివ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఏఆర్ పోలీసులకు, పోలీస్ దర్బార్ నిర్వహణ

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్ పరేడ్ మైదానంలో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్(ఏఆర్ పోలీస్) ఆఫీసర్లకు శనివారం ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్ 'పోలీస్ దర్బార్' నిర్వహించారు.ఇందులో భాగంగా ఏఆర్ పోలీసుల వినతులను స్వీకరించారు. ఏఆర్ పోలీసులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమను వ్యక్తిగతంగా కలిసి చెప్పవచ్చని, తమ ద్వారా అయ్యే పనులను వెంటనే చేస్తామని హామీ ఇచ్చారు. నాగర్‌కర్నూల్ ఆర్మ్డ్ పోలీస్ వెల్ఫేర్‌కు సంబంధించిన అన్ని సహాయ సహకారాలు ఎస్పీ తరపున అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ సిహెచ్.రామేశ్వర్, ఏఆర్ అదనపు ఎస్పీ టిఏ.భరత్, డీఎస్పీ శ్రీనివాస్, డీపీఓ అకౌంటెంట్ ఆఫీసర్ కృష్ణయ్య, ఆర్ఐ జగన్, ఆర్ఎస్ఐ గౌస్ పాషా, కళ్యాణ్, 150 మంది ఏఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా జయంతి

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలో గుర్రం జాషువా జయంతిని కేవీపీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు మాట్లాడారు. ఈనెల 30న సివిల్ రైటర్స్ డే పౌరహక్కుల దినం నిర్వహించాల్సి ఉన్న అధికారులు నిర్వహించడం లేదన్నారు.రానున్న రోజుల్లో సమాజంలో కుల మతాలు లేని సమ సమాజం రావాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు సుధాకర్, అలివేల, పుల్లయ్య, మహబూబ్, ఐద్వ మహిళ సంఘం మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు తరుణ్, మండల అధ్యక్షులు మంజునాథ్ పాల్గొన్నారు.

## ఘనంగా మహనీయుల జయంతి

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని గంగారం ఉన్నత పాఠశాలలో విశ్వనరుడు గుర్రం జాషువా 129వ జయంతి, విప్లవవీరుడు భగత్ సింగ్ 117వ జయంతిలను ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయులు రత్న శేఖర్, అశోక్‌కుమార్, శ్రీకాంత్ రెడ్డి, ఇందుమతి, ఊర్మిళ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బెడ్ల ప్రధానం



**అచ్చంపేట :** ప్రముఖ కవి గుర్రం జాషువా జయంతి సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రభుత్వ-నశీత పాఠశాల మనశీనూరు, ప్రధానోపాధ్యాయులు సిద్ధార్థ మహాదేవ్, ట్రూ టీచర్స్ కోయిలేషన్, వ్యవస్థాపక అధ్యక్షులు అరేకంటి మల్లయ్య, బాలురు, బాలికల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ప్రతిభ కలిగిన విద్యార్థులకు స్వేరోస్ నెట్వర్క్, విష్డమ్ లీగ్ సంస్థలు ఎప్పుడు ముందుంటాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్తులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**తిమ్మాజిపేట :** మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన కుంకుట్ల నిలమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల నాయకులు నేరాలపల్లి మనోహర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5వేలు అందించారు. ఆయన వెంట గ్రామస్తులు వున్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**తిమ్మాజీపేట :** మండల కేంద్రానికి చెందిన వట్టేపు శేఖర్(48) అనే వ్యక్తి శనివారం చేపల వేటకు వెళ్లి మృతి చెందారు. స్థానిక ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఇంటి నుండి చేపల వేట కోసం దోమతెర తీసుకొని గ్రామ సమీపంలోని రాళ్లచెరువుకు వెళ్లాడని అక్కడే ఉన్న కొందరు వ్యక్తులు చెరువులోకి వద్దని నివారిస్తున్న ఎవరి మాట వినకుండా లోపలికి వెళ్లిన వ్యక్తి ఎంతసేపటికి బయటకి రాకపోవడంతో భార్యకు సమాచారం అందించగా గ్రామస్తులతో కలిసి వచ్చి చెరువులోకి గ్రామస్తులు దిగి బయటికి తీసుకొచ్చారు. అతను అప్పటికే మరణించాడు. భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
ఆదివారం | సెప్టెంబర్ 29, 2024 | www.navatelangana.com

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేత



నవతెలంగాణ - మరికల్

మండల కేంద్రానికి చెందిన గూప్ప నవనీత్ గుప్తా నర్సిములు కు 45,500 రూ .సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి చెక్కును అందజేశారు.గోప నరసిం హులు మాట్లాడుతూ చెక్కు తీసుకున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిల్లాంది వీరన్న ,మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్,యరుగటి పల్లి తిరుపతయ్య, మల్ రెడ్డి ,సీమ రాములు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం

నవ తెలంగాణ - ఊట్కూర్

రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూస్తామని పిఎసిఎస్ చైర్మన్ బాల్ రెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం లో 2024 2025 అర్ధ వర్షిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కార్యాలయం లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులు చేయడానికి తాము .కార్యాలయ అధికారులు సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండి పనులు చేయడంలో ముందుంటమన్నారు అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ దీర్ఘకాల అప్పులు తీసుకున్న వారి దగ్గర రావాల్సింది దాదాపు కోటి 9 లక్షల రూపాయలు ఉందన్నారు దీర్ఘకాల అప్పులు తీసుకున్న వారు వెంటనే అప్పులు చెల్లించి సహకరించాలని సూచించారు.కార్యక్రమంలో డైరెక్టర్ చెన్నప్ప ,ప్రత్యేక అధికారి షాకీర్ పాషా.డైరెక్టర్లు .ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం సిబ్బంది మహిమూద్ విద్యాసాగర్. జాఫర్ కే మంజుల తదితరులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని యాదగిరిరోడ్డు లో గల పిఎస్ సునంద మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ లో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ శెట్టి ద్వితీయ పుత్రిక నిద్యాతి మొదటి జన్మదినాన్ని పురస్కరించుకుని రు.2,500 గల బిఎండి పరీక్షను దాదాపు 200 మంది రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. మారుమూల ప్రాంతమైన నారాయణ పేటలో వైద్య సేవలు అందించ డం చాలా గొప్ప విషయమన్నారు. యువ వైద్యులు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తారని డిఎస్పి ఎన్. లింగయ్య డాక్టర్ ప్రసాద్ అన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా వార్ల విజయకుమార్

కోస్గి : పార్టీకి విధేయులుగా పనిచేసిన వార్ల విజయ్ కుమార్ నారాయణపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులయ్యారు. శనివారం రాష్ట్ర రాజధానిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. కోస్గి మున్సిపాలిటీ కేంద్రంలో నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డిని పుష్పగుచ్ఛాన్ని అందించారు. మున్సిపాలిటీ చైర్మన్ కోడిగంటి అన్నపూర్ణ హరి, మండల అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి తోపాటు పలువురు కౌన్సిలర్లు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఇద్రిస్, శ్రీనివాస్, నాగులపల్లి నరేందర్, అన్న కిష్టప్ప, బెజ్జు రాములు. మేడి వెంకటయ్య, బెజ్జూర్ రామచందర్ తదితరులు ఉన్నారు.

## రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ- నారాయణపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని జలసాధన జిల్లా కో కన్వీనర్ హెచ్. నరసింహ శనివారం ఒక ప్రకటనలో కోరారు.అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ కేసీఆర్ ప్రభుత్వం చేయలేదని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వెంటనే రైతుల అకౌంట్‌లో రెండు లక్షల రూపాయల రుణమాఫీ జమ చేయా లని కోరారు. ప్రభుత్వ అధికారులు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టాలలో ఉన్న రైతులను ఆదుకో వాలని కోరారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవ తెలంగాణ - క్రిష్ణా

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కృష్ణ ఎస్సై షేక్ మహమ్మద్ నవీద్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్‌లను దూరంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులు సందేశాలకు సమాధానం ఇవ్వకూడదని ఎవరైనా ఓటీపీ కోసం కాల్ చేస్తే చెప్పకూడదని సూచించారు.కార్యక్రమంలో ఏఎస్ఐ సురేంద్రబాబు, రామస్వామి, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు సి నాగరాజ్, నాగరాజ్, షాహిన్ విద్యార్థులు ఉన్నారు.

## అనుమతులు లేకుండా రోడ్లు తవ్వితే చర్యలు: ఎమ్మెల్యే

నవతెలంగాణ- మక్తల్

మున్సిపాలిటీ అనుమతులు లేకుండా ఎవరైనా రోడ్లు తవ్వితే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. పట్టణంలో కేబుల్ వైర్లు అమర్చేందుకు జేసీబీ ద్వారా తవ్వకాలు చేస్తున్న క్రమంలో మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసం అయ్యాయి. దీంతో పట్టణ ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పని జరుగుతున్న ప్రాంతానికి చేరుకొని పనులు చేపట్టిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు,ఇంకోసారి మున్సిపాలిటీలో అనుమతి లేకుండా ఇలాంటి చర్యలకు పాల్పడితే, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గారికి ఆదేశించారు

## ప్రపంచ హృదయ దినోత్సవం

నవతెలంగాణ -నారాయణపేట

ప్రపంచ హృదయ (గుండె) దినోత్సవ సందర్భంగా యుపిహెచ్సి (అశోక్ నగర్)లో గల ఆరోగ్య కేంద్ర సిబ్బంది,ఆశలు, వైద్య సిబ్బందికి ఏఎన్ఎంలకు బీపీ షుగర్ లిపిడ్ ప్రొఫైల్ రక్త పరీక్షలు నమూ నాలను సేకరించి పరీక్షలు నిర్వహించారు.ప్రొఫైల్ పరీక్ష కోసం రక్తానము నాను సేకరించి బీపీ షుగర్ ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్, డిఎం అండ్ హెచ్వో డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మి ఆకస్మిక ంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్, డిఎం హెచ్వో మాట్లాడుతూ ప్రపంచ గుండె దినోత్సవం థీమ్ యూజ్ హార్ట్ ఫర్ యాక్షన్ ప్రజలు గుండె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహారావు సగరి, ఏఎన్ఎం లు, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవా

నవతెలంగాణ-నారాయణపేట

హిసేవ కార్యక్రమం లో భాగంగా నారాయణపేట పుర పాలక సంఘం కార్యాలయ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. రవితేజ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలో పట్టణంలోని ఉన్నత పాఠశాలల నుంచి 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ భరత్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పారిశుధ్య కార్మికులకు పీపీఈ కిట్ల పంపిణీ**

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం లో భాగంగా నారాయణపేట పురపాలక సంఘం లో పారిశుధ్య కార్మికులకు పిపిఈ కిట్లు, హ్యాండ్ గ్లౌస్, గమ్ బూట్లు రేడియం జాకెట్లు తదితర రక్షణ పరికరాలను కమిషనర్ సునీత చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సునీత, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కిరణ్, శానిటరి ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సానిటరీ జవాన్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ -మక్తల్

మక్తల్ పట్టణం లో ప్రజలకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మరియు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాహన చోదకులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని మొదలగు సామాజిక విషయాలపై ప్రజలకు మక్తల్ ఎస్ఐ శివ శంకర్ ,పోలీసులు శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మసియోద్దీన్, లాల్ సింగ్, పిసి నరేష్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ - మక్తల్



మక్తల్ పట్టణంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 19వ దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అక్టోబర్ 3 నుండి 12 వరకు ప్రతిరోజు విశేష పూజలు అంగరంగ వైభవంగా జరుగనున్నట్లు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రికను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులకు ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం సభ్యులు అందజేశారు. అలాగే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కొండయ్య గారిని ఆహ్వానించారు. కార్యక్రమంలో వాసవి దేవాలయం కమిటీ అధ్యక్షుడు కట్టా సురేష్, దొంత నరహరి,మనసాని నాగరాజ్, యువజన సంఘం వడ్వాట్ వెంకటేష్, చిగుళ్లపల్లి రాఘవేంద్ర, కొత్త సుజిత్,మనసాని కిరణ్, స్వామి, సంకలాపూర్ రఘు, కట్ట అశ్విన్,తిరుపల్, రంగనాథ్, సృజన్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు చురుకైన పాత్ర పోషించాలి

నవతెలంగాణ - నారాయణపేట

అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేయడంలో అంగన్వాడీ టీచర్లు చురుకైన పాత్ర పోషిం చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ గార్డెన్ లో పోషణ అభియాన్ కార్యక్రమంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.సెప్టెంబర్ 1 నుండి 30 వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సెప్టెంబర్ 1 నుండి 30 వరకు నిర్వహించిన పోషణ అభియాన్ రోజువారి షెడ్యూల్ ప్రకారం జరిగిందని తెలిపారు.మన జిల్లాకు మెడికల్ కళాశాల వచ్చిందని ప్రభు త్వ ఆసుపత్రి జి.జి.హెచ్ అప్గ్రేడ్ అయినదని తెలిపారు. శ్యామ్ అండ్ మామ్ పిల్లల కొరకు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని ప్రతి బుధవారం ఐసిడిఎస్ ప్రోగ్రామ్స్ నడుస్తున్నావని తెలిపారు.ఈ నెలలో పోషణ అభియాన్ నిర్వహించామని మిల్లెట్స్ పై



కాన్సన్ట్రేషన్ చేయాలన్నారు. ప్రి స్కూల్ కి హాజరు అవుతున్న పిల్లలు 3 నుండి 6 సంవత్సరాల పిల్లలు 12624 ఉన్నారని తెలిపినారు. ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ ఈ నెలరోజులలో పోషణ అభియాన్ ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయడం వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు పాటించాలన్నారు. సరైన ఆహారం తీసుకోవాలని తెలిపారు. గర్భిణీలు మిల్లెట్స్ తినాలని పుట్టిన పిల్లలకు ఆరు నెలలు బ్రెస్ట్ ఫీడింగ్ ఇవ్వాలన్నారు.నారాయణపేట ఆసుపత్రిలోనే కాన్పులు చేసుకోవాలన్నారు. గర్భిణీలు రెగ్యులర్గా చెక్ చేసుకోవాలని ఆరోగ్యం పై శ్రద్ధ,తల్లి మరియు పిల్లల ఆరోగ్యాని మెరుగు పర్చడం వహించాలన్నారు. అనంతరం మహిళలకు సీమంతం నిర్వహించి ఎమ్మెల్యే, కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మి డిడబ్ల్యూఓ జయ, ఐసీడీఎస్,సీడీపీఓ సిబ్బంది మార్కెట్ చైర్మన్ సదా శివారెడ్డి, కౌన్సిలర్ సలీం, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులు పర్మినెంట్ చేయాలని సీఐటియు ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి.వెంకటరామరెడ్డి,కార్యదర్శి బలరాం హాజరై మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా ప్రభుత్వాలే శ్రమ దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు.నారాయణపేట జిల్లాలో ఉపాధి సొసైటీ, సిద్ధి లింగేశ్వర స్వామి సొసైటీలో కార్మికులకు రెగ్యులర్ గా వేతనాలు ఇవ్వకుండా కనీస వేతనం అమలు చేయకుండా అగ్రిమెంట్లకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయరన్నారు. ఈ ఏజెన్సీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పర్మినెంటు కాంట్రాక్టు ఉద్యోగ కార్మికులలో తేడా లేదు, కానీ ఇచ్చేవేతనంలో ప్రభుత్వం తేడా చూపిస్తున్నాయని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరారు.ఉపాధి సొసైటీ పరిధిలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యద ర్శులకు, డేటా ఎంట్రీ ఆప రేటర్లకు 6 నెలలుగా, సిద్ధి లింగే శ్వర స్వామి సొసైటీ పరిధిలో పనిచేస్తున్న వారికి 5 నెల లుగా,విద్యుత్ మీటార్ రీడింగ్ కార్మికులకు ఆరిఫ్ ఏజెన్సీ 4 నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగు ణంగా వేతనాలు పెంచాలన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, ప్రతినెల 5వ తేదీ లోపల వేతనాలు అందివ్వాని డిమాండ్ చేశారు.బడ్జెట్‌తో సంబంధం లేకుండా ఉద్యోగ కార్మికులకు ప్రతినెల వేతనాలు ఇవ్వడంలో ఏజెన్సీలు బాధ్యత వహించాలని,8 గంటల పనిదినాలను అమలు చేయలని, విధుల నుంచి తొలగించిన వారిని మళ్ళీ విధుల్లోకి తీసుకోవాలనీ కోరారు. పీఎఫ్‌ను రెగ్యులర్ గా చెల్లించాలన్నారు.స్వాతంత్ర్యం పూర్వం నుంచి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం యాజమానులకు అనుకూలంగా 4 కార్మిక కోడ్‌లు తెచ్చారన్నారు.ఇవి ఉద్యో గులను కార్మికు లను కట్టు బానిసత్వంలోకి తీసుకెళ్లుతాయన్నారు. కనీస వేతనం రూ.8 గంటల పని, సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు, ఉద్యోగ భద్రతలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు రైతు సంఘం జిల్లా అద్యక్షులు అశోక్, డివైఎఫ్ఐ జిల్లా అద్యక్షులు బాలు, కార్యదర్శి మహ్మద్ అలీ ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి మద్దతు తెలిపారు. అనంతరం**కలెక్టరేట్ సిక్త పట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు**



ఈ ధర్నాకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి అధ్యక్షత వహించారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్, ఉద్యోగ కార్మిక నాయకులు వనిత, కే. సాయిలు, వాచ్యా నాయక్, నారాయణ, సరేష్, హనుమంతు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పార్కు దగ్గర భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్సై వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ ఎస్సైగాయత్రి, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. వెంకటరామ రెడ్డి హాజరై భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభిం చారు. ఇలాంటి కార్యక్రమంలు నిర్వహించడం చాలా గొప్ప ఆలోచన అని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులను ఎస్సై వెంకటేశ్వర్లు అభినందించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అలీ, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి నరహరి మాట్లాడుతూ భగత్ సింగ్, ఉగ్గుపాలతో పాటు దేశభక్తి, విప్లవ భావాలు వంట పట్టించుకొని పెరిగిన గొప్ప విప్లవకారుడు.దేశం కోసం చిరునవ్వు చిందిస్తూ 23 ఎండ్లకే ఉరి కంబమెక్కి ఎంతో ఆదర్శప్రాయుడిగా నిలిచాడు. స్వాతంత్ర పోరాటంలో భగత్ సింగ్ జీవించింది అతి తక్కువ కాలమే అయినప్పటికీ, స్వాతంత్ర్య పోరాటంలో ధ్రువ తారగ వెలిగాడు. తరాలు గుర్తు ఉండేలా పోరాట స్ఫూర్తి రగిలించాడు. అనునిత్యం ఈ దేశ ప్రజలు, మరీ ముఖ్యంగా యువత భగత్ సింగ్ నుండి అత్యంత స్ఫూర్తి పొందుతూనే ఉన్నారు.ఈ కార్యక్రమానికి స్పెషల్ బ్రాంచ్ పోలీస్ శివకుమార్ యాపిల్ పండ్లను డోనేట్ చేశారు.అలాగే హెచ్డిఎఫ్సి బ్యాంక్ అధికారులు ఫ్రూటి జ్యూస్ లను అందించారు.శివ ఫ్లెక్స్ ప్రింటింగ్ చందు సర్టిఫికెట్ ప్రింటింగ్ సహాయాన్ని అందించారు.ఈ రక్తదాన శిబిర కార్యక్రమంలో 30 మంది యువకులు రక్తదానం చేశారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. వెంకటరామ రెడ్డి, కార్యదర్శి బల్ రామ్,ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, మోహన్, పవన్ కుమార్,వ్వరేష్, జిల్లా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రమేష్, చంద్రశేఖర్, డివైఎఫ్ఐ నాయకులు హనుమంతు, సోఫీ, స్టీల్ రాజు, కనుకప్ప, వెంకట్, భారత్, ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల పని వేళలను శాస్త్రీయంగా నిర్వహించాలి



• టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ

నవ తెలంగాణ - నారాయణపేట

టీఎస్ యుటిఎఫ్ గురుకుల జేఏసీ దశల వారి నిరసనలో భాగంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (దామరగిద్ద) సింగారం చౌరస్తా దగ్గర లో నల్ల బ్యాడ్జిలతో భోజన విరామ సమయంలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకుల సొసైటీలో ఒకే పని వేళలను నిర్ణయిస్తూ జీవో నెంబర్ 16 తో ఉత్తర్వులు జారీ చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే బా లాజీ, జిల్లా కార్యదర్శి ఎస్ రవికుమార్, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాసులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అసమంజసమైన రేషనలైజేషన్ ఉత్తర్వులకు వ్యతిరేకంగా యూఎస్పీసి ఆధ్వర్యంలో నిరసన

యూపీఎస్సీ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు ముందు నిరసన తెలిపారు. అశాస్త్రీయమైన సర్దుబాటు జి.ఓ.25 ను సవరించాలని, సర్దుబాటుకు ముందే, బదిలీ అయిన యస్.జి.టి.లను రిలీవ్ చేయాలని, ప్రాథమిక పాఠశాలల్లో తరగతికొక టీచరు ఉండాలని, ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు టీచర్లు ఉండాలని, ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:20 గా నిర్ణయించాలని యుయస్పీసి గతంలోనే డిమాండ్ చేసింది. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను మీడియం వారీగా లెక్కించాలని, అదనపు ఉపాధ్యాయులను 1:30 నిష్పత్తిలో లెక్కించాలని యుయస్పిసి డిమాండ్ చేసింది. 2021 ఆగస్టులో ఏకపక్షంగా ఇచ్చిన హేతుబద్ధీకరణ జిఒ.25 పట్ల సర్వత్రా వ్యతిరేకత రావటంతోనే అమలు చేయకుండా నిలిపివేశారు. జిఒ.25 లోని నిబంధనలు సవరించాలని కోరుతూ జరిపినటువంటి నిరసన ప్రదర్శన నిర్వహించి మెమోరండమును కలెక్టర్ కార్యాలయ అధికారికి సమర్పించారు. యూఎస్పీసీ భాగస్వామ్య సంఘాల బాధ్యులు కే. శివ రాములు, బాలాజీ, దేవేందర్, రెడ్డప్ప, పరంధాములు, హైమావతి, కే.భీమయ్య, గజలప్ప గోవిందు, వాలియా నాయక్, తార్యా నాయక్, గోపాల్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# షహిద్ భగత్ సింగ్ ఆశయ సాధన కోసం పనిచేయాలి



నవ తెలంగాణ - ఊట్కూర్

షహీద్ భగత్ సింగ్ ఆశయ సాధన కోసం పనిచేయాలని పివైఎల్ జిల్లా నాయకులు బాలకిషన్ గౌడ్ గోవర్ధన్ రెడ్డి కే మల్లేష్ అన్నారు. షహీద్ భగత్ సింగ్118 జయంతి సందర్భంగా మండలం బిజ్వార్ గ్రామంలో పి వై ఎల్ ,పి డి ఎస్ యు ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తాలో షహీద్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ దాస్య శృంఖలాలను ఛేదించి దేశ ప్రజల విముక్తికై తన ప్రాణాన్నే తృణపాయంగా భావించి మార్చ్ 23, 1930 నా ఉరి కంభం ఎక్కారన్నారు . సమ సమాజ స్థాపన కోసం ,దేశంలో దోపిడీ పీడన పోవాలని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప విప్లవకారుడు భారత స్వతంత్ర ప్రముఖ సమరయోధుడు షహీద్ భగత్ సింగ్ జీవితం ధైర్య సాహసాలు త్యాగం నేటి యువతకు విద్యార్థిలోకానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి సలీం పిడిఎస్ యు మాజీ నాయకుడు దొరల లక్ష్మణ్, పి వై ఎల్ జిల్లా నాయకుడు బాలకృష్ణ గౌడ్, అంజప్ప ప్రవీణ్ పిరికి రాము సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు మల్లేష్, గోవర్ధన్ రెడ్డి ,పోర్ల నరసింహులు కథలప్పలు పాల్గొన్నారు

**నారాయణపేట** :పిన్న వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్య వాదులను గడగడలాడించిన షహీద్ భగత్ సింగ్ దేశయవతారానికి స్ఫూర్తినిచ్చారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అధ్యక్షులు, మాజీ ఎంపీపీ అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో భగత్‌సింగ్ 117వ జయంతి సందర్భంగా శనివారం ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ స్వతంత్రం కోసం 23 ఏళ్లకే ఉరిత్రాడును ముద్దాడిన భారత మాత



ముద్దుబిడ్డ అని అన్నారు. కాని నేడు యువత చెడు మార్గాల బారినపడి జీవితాలు నాశనం చెసుకు ంటున్నారు. ఇప్పటికైనా యువత మేలుకొనాలి సమాజాన్ని పట్టి పిడుస్తున్న అన్యాయాలు, అక్రమాలు, దోపిడీకి మద్యం కు వ్యతిరేకంగా పోరా డాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జోషి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేట:** ప్రపంచంలోనే ఎక్కువ యువకులు కలిగిన భారతదేశం అలాంటి దేశంలో నేటి యువకులు చెడు వ్యసనాలకు అలవాటుపడి, విష సంస్కృతిక అలవాటుపడి, దేశభక్తి, కుటుంబ గౌరవం బాధ్యత అనేది పూర్తిగా మర్చిపోయా రన్నారని మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు యాదగిరి ప్రగతిశీల యువజన సంఘం ఉపాధ్యక్షులు సలీం అన్నారు. షాహిద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో శనివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు భారత దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలను అర్పించిన గొప్ప దేశభక్తుడు నవ యువకుడు షాహిద్ భగత్ సింగ్ అని అన్నారు. కాబట్టి ఇలాంటి చెడు వ్యసనాలకు కాకుండా నాడు దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తితో నేటి యువకులు ప్రతి ఒక్కరు పోరాడాలని యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతిశీల యువజన సంఘం నాయకులు మాజీ జిల్లా నాయకులు హనుమంతు, నయుం, అబ్దుల్ రెహమాన్, చుక్క కేశవులు, కొత్వాల్, యూసుబ్, మల్లేష్, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రెబీస్ వ్యాధిపై అవగాహన

నవతెలంగాణ - నారాయణపేట

ప్రపంచ రెబీస్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వ్యాధిపై అవగాహన కల్పించిన జిల్లా పశువైసంవర్ధక అధికారి డాక్టర్ బి.ఈశ్వర్ రెడ్డి . శనివారం రేబిస్ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త లూయిస్ పాస్టర్ ఈ రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు కనుగొనడం జరిగిందని తెలిపారు. అతని వర్ధంతి సెప్టెంబర్ 28న ఉన్నందున వరల్డ్ రేబిస్ డే గా పరిగణిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశు వైద్యాధికారి అనిరుద్ ఆచార్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్: ఎస్సై

మక్తల్ :జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారిలి ఆదేశాల మేరకు మక్తల్ పట్టణం లోని ప్రధాన రహదారిపై ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి అద్వర్యంలి నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, ఆర్సిలైసెన్స్, పెండింగ్ చాలాన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ మొదలగు వాటి పై మక్తల్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను, సరైన పత్రాలు లేని వాహనాలు కార్ల అద్దాలపై బ్లాక్ ఫిలిం ఉన్న వాటి పై జరిమానా విధించడం జరిగిందన్నారు. తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపె వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాహనాలకు హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను, ప్రభుత్వం సూచించిన నెంబర్ ప్లేట్లను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. చాలా మంది దొంగతనాలు, దోపిడీలు చేయడానికి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగిస్తున్నారని అలాంటి వాహనాలను ఎవరు ఉపయోగించరాదని, నెంబర్ ప్లేట్లను ఇష్టమొచ్చినట్లు రాసుకోవడం, అనవసర రాతలు రాయరాదన్నారు. నెంబర్లు కనిపించకుండా చేస్తున్నారని ఈలాంటి వాటిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలి పారు.వాహనదారులు ప్రతి ఒక్కరూ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వాహనాల డాక్యుమెంట్స్ ఆర్సి, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలను మితిమీరిన వేగంతో నడపారాదని,వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని సురక్షితంగా తమ గమ్య స్థానాలు చేరుకోవాలని ఎస్ఐ తెలిపారు.

### సీసీ కెమెరాలు ఏర్పాటు

**నారాయణపేట** :ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయ ణపేట మండల పరిధిలోని బైరంకొండ గ్రామంలో శనివారం రైతు వేదికలో గ్రామ ప్రజలకు సీసీ కెమెరాలపై పేట ఎస్సై వెంకటేశ్వర్లు అవగాహన సదస్సు నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రామంలో భద్రత,శాంతి భద్ర తలు మెరుగుపడే అవకాశం ఉంటుందని ఎస్సై తెలిపారు. ప్రతి గ్రామంలో, పట్టణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల సీసీ కెమెరాలు నేరాలను అడ్డుకట్ట వేస్తాయని చుట్టూ కెమెరాలు ఉన్నాయని తెలుసు కొని దొంగత నాలు ఇతర అసాంఘిక నేరాలు జరగకుండా అరికట్టవచ్చని తెలిపారు.గ్రామాలలోని ప్రధాన మార్గాలలో, చౌరస్తాలలో సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షించడం ద్వారా అక్కడ భద్రత మెరుగుపడుతుందని తెలిపారు.సీసీ కెమె రాలు ద్వారా నమోదైన వీడియోలు ఆధారంగా చాలా మంది నేరస్తులను పట్టుకోవడం జరిగిందన్నారు. కావున ప్రతి ఒక్కరు గ్రామం లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, అంత భద్రత కల్పిస్తుందని ఎస్ఐ తెలిపారు. కార్య క్రమంలో పిఎస్ఐ గాయత్రి, గ్రామ పెద్దలు సాయబ్బన్న, వాది రాజు, భీమ్, సిద్ధిరాం రెడ్డి, రామ్ చందర్, రామకృష్ణ గ్రామ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్టిసి లాజిస్టిక్స్ సేవలను ఉపయోగించుకోవాలి




**మల్దకల్:** జోగులాంబ గద్వాల జిల్లా పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజల,ఉద్యోగ,వ్యాపార, రైతులకు తెలిపారు. టిజిఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ గద్వాల డిపో ద్వారా మీకు ప్రతి పట్టణం నుండి మండలం వరకు అత్యవసర సరకు రవాణ కొరకై మేము మీ అవసరాలకు అనుగుణంగా బుకింగ్ కౌంటర్లు, గద్వాల- 9885545321, మల్దకల్-9391521450,ఐజ-9395511566, శాంతినగర్-9154522345, రాజోలి-8121676791, అల్లంపూర్ ఎక్స్ రోడ్-8885224526, కర్నూలు-7675933131, నంద్యాల-9866622628,ఎమ్మిగనూరు-949438 5305, ఆదోని-9618894304 లో ఏర్పాటు చేశారు. విషయాన్ని గమనించి మీ యొక్క వస్తువును మా టిజిఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా బుకింగ్ చేయించుకొని తెలంగాణ, ఆంధ్ర, మహారాష్ట్ర ,కర్ణాటక రాష్ట్రాలలో మా యొక్క సేవలను పొందగలరని లాజిస్టిక్స్ ఏటీఎం ఇసాక్ బిన్ మహమ్మద్ తెలిపారు.

## పోరాటాల ద్వారానే మహిళా హక్కుల రక్షణ



నవ తెలంగాణ - జోగులాంబగద్వాల

మహిళా రక్షణ కోసం వారి హక్కుల సాధన కోసం పోరాటల ద్వారానే మహిళసంఘం అహర్నిశలు కృషి చేస్తుందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సర్మద అన్నారు. సీఐటీయూ ఆఫీస్‌లో శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలోఆమె మాట్లాడుతూ మహిళా రక్షణ కోసం వారి హక్కుల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద మహిళా సంఘంగా ముందుకు సాగుతుందన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా రెండవ మహాసభలు గద్వాల పట్టణంలో సెప్టెంబర్ 29,30 తేదీలలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మహాస భలు జయప్రదం కోసం మేధావులు, అభ్యుదయవాదులు,మహిళా సంఘం నాయకురాలు, శ్రామికులు కర్షకులు అన్ని వర్గాల ప్రజలు సహకరి ంచాలని కోరారు.కార్యక్రమంలో ఐద్వా నాయకులు జయలక్ష్మి, మాదవి, సుజాత,ఉషణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**గట్టు** :మండల కేంద్రంలో గల కేజీబీవీ జూనియర్ కళాశాలలో కేజీబీ వి ఎస్ ఓ గోపిలత ఆధ్వర్యంలో డా.జయరాజ్, డా.అమూల్య, ఆప్టమిస్ట్ రాంబాబు ఏ ఎన్ ఎం కృష్ణవేణితో కూడిన వైద్య బృందం 380 మంది విద్యార్థి నులకు కంటి సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యులు మాట్లా డుతూ విద్యార్థులు తినేటప్పుడు మంచిగా సబ్బుతో చేతులు కడుక్కొని తినాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుంటి గోపిలత, ఏఎన్ ఎం యశోదమ్మ పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న పై రెడ్డి జాగృతి సంఘం కేసు నమోదు

**మల్దకల్:** మండలం కేంద్రంలో ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ను వ్యతిరేకించిన తీన్మార్ మల్లన్న పై రెడ్డి జాగృతి సంఘం వారు నిన్న ఘట్కేసర్ పోలీస్టేషన్లో తీన్మార్ మల్లన్న పై కంప్లీట్ చేశారు. సందర్భంగా ఈ కేసుకు నిరసనగా శనివారం రెడ్డి జాగృతి సంఘం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన చేశారు. ఈ సందర్భంగా కొమ్ముల ప్రవీణ్ మాట్లాడుతూ బీసీ,ఎస్సీ ఎస్టీల కు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వలన తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కావున తక్షణమే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తగ్గించి అందులో నిజమైన పేద ఓసి అభ్యర్థులకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వర్తించే విధంగా చేయాలన్నారు. అదేవిధంగా తీన్మార్ మల్లన్న పై రెడ్డి జాగృతి సంఘం కేసును వెనక్కి తీసుకోని తక్షణమే తీన్మార్ మల్లన్నకి క్షమాపణ చెప్పాలని కొమ్ముల ప్రవీణ్ రాజ్ డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈ తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా బీసీలు ఉన్న వారికే 30శాతం రిజర్వేషన్ కేటాయించడమే లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బండారి సునంద్, జోగులాంబ గద్వాల జిల్లా తీన్మార్ మల్లన్న టీం కో కన్వీనర్ నీల నరసింహలు, కేటు దొడ్డి మండల కన్వీనర్ తిరుమలేష్ మల్దకల్ మండల కన్వీనర్ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్-హౌస్ మెగా సోషల్ క్విజ్ పోటీలు

**ఇటిక్యాల** : ఇంటర్-హౌస్ మెగా సోషల్ క్విజ్ పోటీలు శనివారం నిర్వహించారు. సోషల్ క్విజ్‌లో విజయం సాధించిన రాఘవేంద్ర స్కూల్ (శాంతి నగర్) సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ (Ac క్యాంపస్) విద్యార్థులుకి ప్రశంశలు అందజేస్తున్న దర్శకుడు శ్రీనివాస్ రెడ్డి ఇందులో శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ (AC) నుంచి 6 నుండి 9వ తరగతి విద్యా ర్థులు క్యాంపస్), యర్రవల్లి , సరస్వతి హైస్కూల్ (మెయిన్ క్యాంపస్), యర్రవ ల్లి, శ్రీ రాఘవేంద్ర హైస్కూల్, శాంతినగర్,సంస్కార్ స్కూల్, గద్వాల్ ఎంతో ఉత్సాహంతో ఉన్నారు. కరెంట్ అఫైర్స్, హిస్టరీ, స్టేట్ ఇన్ఫర్మేషన్ మొదలైన సామాజిక అంశాల నుండి క్విజ్ ప్రశ్నలు ఎంపిక చేయబడ్డాయన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాన్ని, తరగతిని నిరూపించుకున్నారని తెలిపారు. .వారి పాఠశాలకు ప్రాతినిధ్యం వహించడానికి 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు 2 విద్యార్థులు ఎంపిక చేశారన్నారు.రౌండ్‌లు తెలంగాణ రౌండ్, మహిళా సాధికా రత రౌండ్, ఆడియో-వీడియో రౌండ్, స్పోర్ట్స్ రౌండ్. వీడియో రౌండ్ పాల్గొనే వారిలో మాత్రమే కాకుండా ప్రేక్షకులలో కూడా ఆసక్తిని పెంచిందన్నారు. పోటీలో వినోదాన్ని పెంచిందన్నారు. కార్యక్రమంలో భాగంగా మా చైర్మన్ వి గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వి శ్రీనివాస్ రెడ్డి ప్రిన్సిపాల్ నందిని కేని పాల్గొన్నారు

## రేబీస్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**ధరూర్** : ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గద్వాలలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో రేబిస్ దినోత్సవ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో డాక్టర్ యు ఆర్ రమేష్ కుక్కలకు ఉచితంగా రివ్యాస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ రేబీస్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ బాలుర హైస్కూలు నందు రేబిస్ పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అందులో రేబిస్ వ్యాధి ,పై కుక్కలు కరిస్తే ప్రథమ చికిత్స అనే సబ్జెక్టు పై 20 మంది విద్యార్థులు వ్యాసరచనలో పాల్గొనగా ఉత్తమ సమాధానంతో ముగ్గురికి బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి గద్వాల మున్సిపల్ కమిషనర్ టి దశరథ్ , పశువైద్యాధికారి డాక్టర్ యామిని సాయి, డాక్టర్ వెంకటరాజు డాక్టర్ అర్పిత డాక్టర్ వినయ్ కుమార్ డాక్టర్ వరలక్ష్మి ,జూనియర్ అసిస్టెంట్ భీమయ్య పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికీ సహజమే.

**గట్టు** : మండలం చాగదోణ గ్రామంలో ఉపాధ్యాయుడు యస్.డి. రేచల్ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ మాజీ జడ్పిటిసి బాసు శ్యామల హనుమంత నాయుడు హాజరై,వారిని శాలువ తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ ప్రతి అధ్యాపకుడికి తప్పనిసరని,తన పదవీ కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయని అన్నారు...కర్ణాటక సరిహద్దు చివరన ఉన్న గట్టు మండలం అక్షరాస్యతలో వెనకపడి ఉందన్నారు. ఇలాంటి మండలంలో విద్య కొరకు ఎంతో కృషి చేశారన్నారు. అదే విధంగా ఆడ పిల్లల విద్య కొరకు చాగదోణ గ్రామంలో హై స్కూల్ స్థాపించడానికి కృషి చేసిన రేచల్ టీచర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలోని మాచర్ల జిల్లా పరిషత్ ప్రధానో పాధ్యాయుడు వెంకటేశ్వర్లు ,ఇన్చార్జి ఎంఈఓ ,నరసింహులు, ఉపాధ్యాయుల లక్ష్మీనారాయణ నర్సింలు ,గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మణెమ్మకు ఘన నివాళి

**గట్టు:**మండలం మిట్టదొడ్డి గ్రామానికి చెందిన ప్రసంగి భార్య ఎస్.మణెమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది.విషయం తెలుసుకొని, వారి స్వగృహానికి వెళ్లి,ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాష హనుమంత నాయుడు వెంట,నూరు పాషా,రాజు నాయుడు,మాజీ సర్పంచ్ సమ్మెలు,లోకేష్,పాకకు,రాజు,ఇమ్మానుయేలు,శాంతప్ప,రాజు,పాల్గొన్నారు.

## సంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత : అదనపు కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాబ గద్వాల



విద్యతో పాటు సైన్స్ మేళా, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధా న్యత ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు.శనివారం జిల్లాలోని స్థానిక మహారాణి ఆదిలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన జిల్లా యువజన ఉత్సవాల కార్యక్రమా నికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ మేళా ద్వారా సైన్స్‌లో ఉన్న పరిజ్ఞానా న్ని ప్రదర్శించడం, వివిధ సాంకేతిక ఆవిష్కరణలను పరిచయం చేయడం,యువతను పరిశోధన, ఆవిష్కరణల వైపు ప్రోత్సహించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు.అదేవిధంగా జానపదాలు నృత్యాలు, జానపద గేయాలు,కథా రచన, కవిత్వం,సైన్స్ డ్రామా హస్తకళ,వస్త్రకళ పోటీలను నిర్వహించి ఆ పోటీలలో ప్రథమ స్థానం పొందిన వాళ్లకు సర్టిఫికెట్, బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ షేక్ కలందర్ భాష,ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హృదయ రాజ్,క్రీడా అధికారి ఆనంద్, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

"బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర" పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ , గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాపుబాటలో..సత్యశోధన పాద యాత్ర 100 రోజుల పాటు, 1000 కిలోమీటర్ల మేర ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జరుగుతుందని తెలిపారు.ఈ పాదయాత్ర 2024 అక్టోబర్ 2న అలంపూర్ లోని జోగుళాంబ దేవాలయం నుంచి ప్రారంభమై, 1000 కిలోమీటర్ల దూరం 100 రోజుల పాటు సాగనున్నదన్నారు. ఈ యాత్ర 2025 జనవరి 12న అచ్చంపేట, నాగర్ కర్నూల్ జిల్లాలోని ఉమామహేశ్వర దేవాలయం వద్ద ముగుస్తుందని తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మరియు గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ ఆధ్వర్యం లో పిల్లల భవిత కోసం డా. శివార్చక విజయకుమార్ విశ్రా ంత జిల్లా విద్యాశాఖాధికారి సారథ్యంలో నిర్వహిస్తునట్లు




తెలిపారు. ఈ పాదయాత్రలో చేనేత వస్త్రధారణను ప్రోత్సహించడం, మద్యం,మత్తు మందుల వాడకాలను నివారించడం, స్వదేశీ వైద్యాన్ని (ఆయుర్వేదం) ఆదరించడం, సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం, యోగా, పౌష్టికాహారం సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం ఉంటాయన్నారు. నైతిక ,ఆధ్యాత్మిక విలువలతో కూడిన విద్య కోసం కృషి చేయడం, ప్రకృతి, పర్యావరణం మరియు జీవ వైవిధ్యాన్ని కాపాడడం, పని సంస్కృతిని పెంపొందించడం జరుగుతోందన్నారు. అలాగే సత్యం అహింస పునాదులుగా సమసమాజాన్ని స్థాపించడానికి అడుగులు వేయడమని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పాద యాత్ర ప్రజలకు నూతన శక్తి, స్ఫూర్తిని అందించడంతో పాటు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించేందుకు దోహద పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పండిత పరిషత్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.యస్ విజయ కుమార్, గెజిటెడ్ హెడ్ మాస్టర్ కే నాగరాజు, బి వెంకటేష్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, టి.సి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసేదాకా పోరాటం: సీఐటీయూ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్ అండ్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసేంతవరకు వారికి అండగా సిఐటియు పోరాటాలు చేస్తుందని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి, వీవీ నరసింహ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం స్థానిక పాత కలెక్టర్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి ఐ డి ఓ సి కార్యాల యం ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్‌కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒప్పంద పొరుగు సేవల పేరుతో ఉద్యోగు లను నియమించుకొని వారితో వెట్టి చాకిరి చేయిస్తూ శ్రమదోపిడికి పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు సరైంది కాదని విమర్శించారు.అత్యున్నత న్యాయస్థానం సైతం సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాల్సిందేనని అనేక సందర్భాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇచ్చిన పాటించకుండా ప్రభుత్వాలు ఉద్యోగులను మోసం చేస్తున్నాయన్నారు. కేవలం ప్రభుత్వాల చిత్తశుద్ధి లోపం వల్లే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో వెట్టి చాకిరీ చేస్తూ దుర్భర జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని అన్ని విభాగాలలో ఒప్పంద, పొరుగు సేవల పేరుతో ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ సాధారణ పరిపాలన విభాగాలలో చురుకుగా పాల్గొంటూ దేశ, రాష్ట్ర పురోగతిలో కీలకపాత్ర పోషిస్తున్న ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగు లను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. వేతనాల సవరణ 2012లో చివరగ జరిగిందని గత 14 సంవత్సరాలుగా ప్రభుత్వాలు వేతన సవరణ చేయకుండా కార్మిక వర్గాన్ని ఉద్యోగులను శ్రమదోపిడి చేస్తున్నాయని విమర్శించారు. కార్మిక చట్టాలను అమలు చేయాలని ఎన్ని ఆందోళన కార్యక్ర మాలు నిర్వహించిన ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాట్యూటి, అపాయింట్మెంట్ లెటర్స్ ఇవ్వకుండా గుర్తింపు కార్డుల ప్లేసులో అందజే యకుండా వారిని దోచుకుంటున్నాయని విమర్శించారు. పనిచేస్తున్న సందర్భంగా మహిళా ఉద్యోగులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా ఉద్యోగులు కార్మికులకు రెస్టారెంట్ సౌకర్యం పసిపిల్లలకు క్రెచ్ సౌకర్యం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్రభుత్వ విభాగాలలో నెలల తరబడి కార్మికులకు వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుందని ఇలా చేస్తే ఉద్యోగులు కార్మికులు తమ కుటుంబా లను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. ఉద్యోగులు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయక పోవడం వల్ల వారికి కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గి జీవన ప్రమాణ స్థాయి దిగజారుతుందని ఇది దేశ ఆర్థిక అభివృద్ధికి తీవ్ర ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే అన్ని విభాగాలలో ఉన్న ఒప్పంద పొరుగు సేవల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారిని రెగ్యులరైజ్ చేసేంతవరకు సీఐటీయూ వారికి అండగా నిలబడి పోరాటాలు చేస్తున్నదన్నారు. ఈనెల 30న కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వ విభాగాలలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్ కొరకు చలో లేబర్ కమిషనరేట్ పేరుతో మహా ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ధర్నాకు కూడా జిల్లా నుంచి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ ,మున్సి పల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఘట్టన్న ,పట్టణ అధ్యక్షుడు రాజేష్ ,నీటిపారుదల శాఖ నుండి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ శాఖ నుండి లీలావతి, ఎక్సైజ్ శాఖ నుండి అరుణ, మైనారిటీ డిపార్ట్మెంట్ నుంచి సన, సాంఘిక సంక్షేమం నుంచి ఈశ్వర్, బీసీ సంక్షేమం నుండి శాంతరాజు, రెవెన్యూ శాఖ నుండి రాజశేఖర్, రిజిస్ట్రేషన్ శాఖ నుండి సుహాస్ ,పిఓపి నుండి నరసింహ, వెటర్నరీ నుండి మహబూబ్ పాషా, భూగర్భజల శాఖ నుండి చంద్రశేఖర్ ,గురుకుల విభాగం నుండి పద్మమ్మ ,తదితర ప్రభుత్వ విభాగాల నుండి కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోండి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా న్యాయమూర్తి కె.కుశ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జాతీయ లోక్ అదాలత్ ల సేవలను సద్విని యోగం చేసుకొని తమ సమస్యలను చట్టబద్ధంగా, శాంతియుతంగా సత్వరం పరిష్క రించు కోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా న్యాయ మూర్తి కె. కుశ ప్రజలకు సూచించారు.శనివారం గద్వాల కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా న్యాయమూర్తి కె. కుశ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ను ఒక పండుగలా భావించాలనీ, అందరూ తమ పెండింగ్ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించు కోవాలని ప్రజలకు తెలిపారు. లోక్ అదాలత్ వేగంగా, తక్కువ ఖర్చుతో, రెండు పక్షాల మధ్య



అంగీకారంతో వివాదాలను పరిష్కరించేందుకు ఉత్తమ వేదికని తెలిపారు. ఇరవై ఏళ్ళ తరబడి కోర్టులో కొనసాగే వివాదాలను రాజీ ద్వారా తక్షణమే పరిష్కరించుకోవచ్చని వివరించారు. కోర్టు వ్యవస్థపై పెండింగ్ కేసుల భారం తగ్గించడంలో జాతీయ లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రధానంగా వ్యవసాయ భూముల కొనుగోలులో వచ్చే వివాదాలు గురించి వివరిస్తూ, భూమి కొనుగోలు చేసే ముందు సర్వే చేయించడం, అలాగే రిజిస్ట్రేషన్ పూర్తి చేయించడం చాలా ముఖ్యమని తెలిపారు. భూమి కొనుగోలు విషయంలో అవగాహన లేకపోవడం వలన చాలా మంది వివాదాల్లో తలెత్తుతున్నాయని అందువల్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. "చట్టాలపై అవగాహన లేకపోవడం మినహాయింపు కాదని" అన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ప్రజలకు వివిధ సేవలు అందిస్తున్నామని, రోడ్డు ప్రమాద బాధితుడి కుటుంబానికి రూ.8,85,000 రూపాయల పరిహారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి పూజిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జీ డి. ఉదయ్ నాయక్, బార్ అసోసియేషన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రఘు రామ్ రెడ్డి, సెక్రటరీ షాఫీహుల్లా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వినోదా చారి, సి.ఐ నాగేశ్వర్ రెడ్డి, న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది,పాల్గొన్నారు.

## నిషేధిత మత్తు పదార్థాల నివారణకై నిరాహార దీక్ష

- మత్తు పదార్థాలను బహిష్కరిద్దాం- సమాజ హితానికి పాటుపడదాం
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్



నవతెలంగాణ -జోగులాంబ గద్వాల

జిల్లాలో అక్రమంగా గంజాయి వాడుతున్నారన్న వార్తల నేపథ్యంలో, నిషేధిత ఆల్ప్రా జోలం, డైజోఫాం,మరియు సి.హెచ్ లాంటి వాడకం పెరుగుతున్న నేపథ్య ంలో యువత వీటికి బానిసలయితే కుటుంబాలు విచ్ఛిన్నం కావడమే గాక సమాజ అభివృద్ధికి ఆటంకం కలిగించిన వాళ్ళవుతారని కాబట్టి మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దనె ఉద్దేశంతో,వాటి వాడకం వల్ల కలిగే నష్టాలను ప్రజా అవగాహన కోసం సోమవారం నాడు ఉదయం 10 గంటలకు గద్వాల పట్టణం పాత బస్టాండ్ సర్కిల్ నందు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు శనివారం జిల్లా కార్యాలయంలో విలేక రుల సమావేశంలో తెలిపారు.ఈ నిరాహార దీక్షకు ఆయా పార్టీలు మరియు ప్రజా,కుల మరియు సామాజిక సంఘాలు,మేధావులు విద్యార్థి సంఘాలు, మీడియా మిత్రులు హాజరై సంఘీభావం తెలపాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జిల్లాను నిషేధిత మత్తు పదార్థాల భారిన పడకుండా కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్ర మంలో కన్వీనర్ బుచ్చిబాబు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయ కులు లవన్నవిష్ణు, వెంకటేశ్ ,మౌలా,పరుష, తదితరులు ఉన్నారు.

## కళాశాలలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలి

- విద్యారంగం పై ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలి.
- పీడీఎస్‌యూ నడిగడ్డ విద్యార్థి సంఘం
- జిల్లా అధ్యక్షులు చాంద్ పాషా

**మల్దకల్** :జార్జిరెడ్డి ఆశయ సాధనలో, నూతన ఉత్తేజంతో ముందుకు సాగనున్న **పీడీఎస్‌యూ** నడిగడ్డ విద్యార్థి సంఘం కళాశాల నూతన కమిటీ ఎన్నిక.మండలం కేంద్రంలోని జూనియర్ కళాశాల యందు ఏర్పాటు చేసిన "విద్యారంగ సమస్యల పై సెమినార్ నిర్వహించారు" ఈ సెమినార్ కు **పీడీఎస్‌యూ** నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆకేపోగు రాజు , అధ్యక్షత వహించగా చాంద్ పాషా హాజరై మాట్లాడారు.దేశ లౌకికతత్వాన్ని మంట కలిపి దేశ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ దేశాన్ని అధోగతి పాలు చేస్తూ మానవ విలువలను మంట కలిపే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక బద్దంగా అమలు చేస్తుంది.సోషలిజం సాధన జరిగినప్పుడే అసమానతలు దోపిడీ లేని సమస మాజం ఆవిర్భావం జరుగుతుందని భగత్ సింగ్, రాజ్ గురు,సుగుదేవ్‌ల ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.ప్రభుత్వాలు చేపడుతున్న కాషాహికర ణతో రాష్ట్రములో దేశంలో శాస్త్రీయత లోపించి మళ్లీ ముడ నమ్మకాల వైపు విద్యార్థులు, ప్రజలు వెళ్లే ప్రమాదం ఉందన్నారు.తెలంగాణ పాలకులు విద్యా రంగాన్నీ పూర్తిగా విస్మరించారు,పేద బడుగు బలహీన వర్గాలకు విద్యను అందకుండా ప్రభుత్వం చేస్తున్నా రు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిర్బంధ విద్య,ఉపకరవేతనాలు, ఫీజురియబర్స్మెంట్, ఇస్తామనడం,వంటి అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక అన్నింటినీ తుంగలో తొక్కే రూ,అదే విధంగా గద్వాల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో,కళాశాలలో మూత్రశాలలు, మరుగు దొడ్లు,లేక పేద విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులకు గురి అవుతున్నారు.

**ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.**

జ్యోతిరావు పూలే,సావిత్రి భాయ్ పూలే, అంబెద్కర్,భగత్ సింగ్,చేగువిరా,జార్జిరెడ్డి, మారోజు వీరన్న,జంపాల చంద్రశేఖర ప్రసాద్ స్ఫూర్తితో విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం, శాస్త్రీయ విద్యా సాధన కోసం,అందరికీ ఉచితమైన నాణ్యమైన విద్యను అందించడం కోసం పోరాటం చేయాలని, విద్యార్థి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపో వాలని ఆశిస్తూ.ఈ కార్యక్రమంలో **పీడీఎస్‌యూ** నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా కమిటీ సభ్యులు.ప్రధాన కార్య దర్శి తిరుమల్ (లడ్డు) ,సహాయ కార్య దర్శి సురేం దర్ శివ,తిరుమల్, వినోద్,తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

నవతెలంగాణ-గట్టు



మండల పరిధిలోని చాగదోన మాచర్ల పాఠశాలను ఎంఈఓ నల్లారెడ్డి పాఠశా లలోనున్న రికార్డులను మధ్యా హ్న భోజనాన్నిశనివారం సందర్శి ంచారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఉపాధ్యాయులు అందరూ సమయ పాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని ప్రతి రోజు మెనూ ప్రకారం రుచికరమైన నాణ్య మైన భోజనం విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంబాబు ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దలు సమాజానికి చేసిన కృషిని గుర్తించాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు-2024లో భాగంగా నేటి యువతరం కి వివేకం, తెలివితేటలతో పాటు పెద్దలు సమాజానికి చేసిన కృషిని గౌరవించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.శనివారం ఐడిఓసి కాన్ఫ రెన్స్ హాల్ నందు మహిళా, శిశు దివ్యాంగుల%ఁ% వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం-2007 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దలపట్ల నేటితరం చూపిస్తున్న వ్యవహార శైలిని పరిగణన లోనికి తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో సమస్యలు చర్చించి వృద్ధుల దినోత్సవం జరుపుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గ్రామ సభలో తల్లి దండ్రులు వయో వృద్ధులు పోషణ మరియు సంక్షేమ చట్టాల గురించి అవగాహన కల్పించాలని, తల్లి దండ్రులపై బాధ్యతగా ఉండాలని, పెద్దలను గౌరవి ంచాలని అన్నారు. అదేవిధంగా పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలకు పెద్దల పట్ల గౌరవంగా




ఉండేలా నేర్పించాలన్నారు.

సమావేశ అనంతరం జిల్లా సంక్షేమ అధికారి సునంద వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమం పై సమావేశంలో ఉన్న అందరితో ప్రతిజ్ఞ చేపించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రాం చందర్, డి డబ్ల్యు ఓ సునంద, ఎస్సై శ్రీనివాసరావు,హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, న్యాయ వాదులు వరలక్ష్మి, రాజేందర్, సిడిపిఓ సుజాత వెంకటేశ్వరి సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ సోక్ ఆర్టికల్చర్ తోటల పరిశీలన

నవతెలంగాణ- మల్దకల్

మండల పరిధిలోని తాటికుంట గ్రామంలో కమ్యూనిటీ సోక్ నందు డ్రైనేజీ గురించి అడిగి ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి తెలుసుకున్నారు.కమ్యూనిటీ హాల్ నందు ఇంకా పని పూర్తి కాలేదన్నారు. పని పూర్తి చేయాలన్నారు. అనం తరం ఆర్టికల్చర్ తోట్లను పరిశీలించారు.కార్యక్రమంలో టిఏపిఎస్ పాల్గొన్నారు

